మద్యం దుకాణ అనుమతి రద్దు చేయాలి :సీపీఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప పట్టణం అలం ఖాన్‌పల్లి కె సుబ్బన్న నగర్ ఎస్సీ కాలనీ వద్ద తెరవనున్న మద్యం దుకాణాన్ని నిలుపుదల చేయాలని గురువారం స్థానిక సచివాలయ సిబ్బందికి, ఎక్సైజ్ అధికారు లకు సిపిఐ నగర కార్యదర్శి ఎన్.వెంకట్‌శివ, సహాయ కార్యదర్శి కేసి.బాదుల్లా, తాలూకా జోన్ కార్యదర్శి సావంత్ సుధాకర్, శాఖ కార్యదర్శి నాగరాజు, నగర కార్యవర్గ సభ్యులు సోమవారం సుబ్బారాయుడు, చెంచయ్య,మునయ్య, భరత్ భాగ్యలక్ష్మి, మైనుద్దీన్‌లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో మద్యం ఏరులై పారుతుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అంచెలంచెలుగా మద్యం షాపులను తొలగిస్తామని ప్రజలకు హామీ ఇచ్చి గెలిచిన తరువాత ప్రతి ఇంటికి మద్యం వచ్చేలా సౌకర్యం కల్పించడం దురదృష్టకరమన్నారు. ప్రజలకు ఏది అందుబాటులో ఉండాలో, ఏది అందుబాటులో ఉండకూడదో ఏది ఎక్కడ ఏర్పాటు చేయాలో, ఏది ఎక్కడ ఏర్పాటు చేయకూడదో అధికారులకు తెలియకుండా పోతున్నదని ఆరోపించారు.ఆలంఖాన్ పల్లెలో ఇదివరకే 3 మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడం నూతనంగా మరొకటి ఏర్పాటుకు ముందుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి చర్చి దగ్గర ఎలా ఏర్పాటు చేశారని ఎక్సైజ్ అధికారులను ప్రశ్నించారు. స్థానికంగా నివసిస్తున్న ప్రజలకు, రహదారిపై వెళ్తున్న వాహనదారులకు, విద్యార్థినీ, విద్యార్థులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదురవ్వడం, జనావాసాలు, ఇండ్ల మధ్యలో మద్యం దుకాణాలను, మద్యం దుకాణం వెనుక భాగంలో పర్మిట్ రూమ్ ఏర్పాటు చేయడం వలన తరచూ గొడవలు, కొట్లాటలు కారణంగా స్థానికంగా నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతారాన్నారు.

దివ్యాంగ పిల్లలకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : పాత రిమ్స్ నందు ఉన్న అల్‌షిఫా కేంద్రం నందు సంధ్యా సర్కిల్‌లో ఉన్న ఏఐటీయూసీ యూనియన్ తోపుడుబండ్ల వ్యాపారస్తులు రాము, మగ్బూల్, పెద్ద రాము, మస్తాన్‌లు విచ్చేసి మానసిక దివ్యాంగ పిల్లలందరికీ ద్రాక్ష, ఆపిల్, జామకాయలు, అరటి పండ్లు నాయకులు ఆర్. బాబు, నాగిరెడ్డి, జోకుల సుబ్బరాయు డు సహకారంతో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.బాబు మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులు దివ్యాంగులు సేవ చేయడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. రాబోయే రోజుల్లో పండ్ల వ్యాపారస్తులు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్‌షిఫా వ్యవస్థాపకులు ఎస్.మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఏఐటీయూసీ నాయకులు ఆర్.బాబు వారి మిత్ర బృందం చిరు పండ్ల వ్యాపారస్తులకు, మానసిక దివ్యాంగుల పట్ల అవగాహన కలిగించి మా కేంద్రం నందుకు తీసుకువచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలపడం జరిగింది.

ఎమ్మెల్సీ అభ్యర్థి రామసుబ్బారెడ్డితో కిశోర్ బేటీ

విశాలాంధ్ర- పులివెందుల: స్థానిక సంస్థల శాసన మండలి వైసీపీ అభ్యర్థి పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి తో గురువారం డిస్ట్రిక్ విజిలెన్సు మానిటరింగ్ కిశోర్ బేటీ అయ్యారు. తాను మర్యాద పూర్వకంగా రామసుబ్బారెడ్డిని కలిసినట్లు కిషోర్ వెల్లడించారు. వైసీపీ తరుపున స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేయడం శుభపరిణా మన్నారు. ఈ ఎన్నికల్లో రామసుబ్బారెడ్డి అభ్యర్థిత్వం ఏకగ్రీవం కావాలని కిశోర్ ఆశాభావం వ్యక్తంచేశారు. సీఎం జగన్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా రామసుబ్బారెడ్డిని ప్రకటించడం అభినందనీయమన్నారు. జమ్మలపడుగు నియోజకవర్గం లో రామసుబ్బారెడ్డి అందించిన సేవలను కొనియాడారు. ఎమ్మెల్సీగా మరిన్ని సేవలందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

శాంతి భద్రతలకు విఘాతానికి టిడిపి కుట్రలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించడానికి తెలుగుదేశం పార్టీ కుట్రలు పన్నుతోందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ ఆరోపించారు. గురువారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గన్నవరంలో గొడవలు సృష్టించేందుకు చంద్రబాబు పథకం రచిస్తే పట్టాభి దాన్ని అమలు చేశారన్నారు. ఏదో విధంగా రాష్ట్రంలో ఘర్షణ వాతావరణ సృష్టించి ఆ నెపం ప్రభుత్వంపై వేయాలనే ఆలోచనలో టిడిపి నేతలు ఉన్నారన్నారు. పట్టాభినే పోలీసులు కొట్టక పోయినా ఎల్లో మీడియాలో కుట్టినట్లు కథనాలు రాయించి సానుభూతి పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు ప్రచార పిచ్చి వల్ల జనాల ప్రాణాలు పోయినా వారికి లెక్క లేదన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో వైఎస్ఆర్సిపి నాయకుల పట్ల పోలీసులు వహించిన తీరును ఎవరు మర్చిపోలేదన్నారు. రోజాను కారులో ఎక్కించి అన్ని స్టేషన్లు తిప్పి ఆమె ఉసురుపోసుకున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా టిడిపి నేతలు తమ వైఖరి మార్చుకోకపోతే 2024 ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

సంఘాలను బలోపేతం చేయాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండలంలోని డ్వాక్రా సంఘాలన్నీ బలోపేతమైతే వారి కుటుంబాలు, వారి సంఘాలు ఆర్థికంగా బలోపేతమై ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని డీఆర్‌డీఏ పీడీ ఆనందనాయక్ అన్నారు. గురువారం ఒంటిమిట్ట మండలంలోని స్త్రీశక్తి భవన్‌లో డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు తీసుకున్న డబ్బులను ఖచ్చితంగా కట్టుకుంటే ప్రభుత్వం నుంచి మీకు రావాల్సిన ఆదాయాలు ఇతరత్రా వస్తాయన్నారు. పొదుపు సంఘాలతో మహిళలు ఇంటికి యజమానులయ్యారని గతంలో పురుషుల వద్ద డబ్బులు అడిగేవారని ఇప్పుడు ఆ దుస్థితి పోయి మహిళల వద్దనే పురుషులు డబ్బులు అడిగే రోజులు వచ్చాయన్నారు. వీటికి కారణం డ్వాక్రా గ్రూపులేనని ఇలాంటి గ్రూపులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. గతంలో అప్పు కావాలంటే వ్యాపారుల వద్దకు కుదవ వ్యాపారులవద్దకు పోయి తాకట్టు పెట్టుకునే అవకాశాలు ఉన్నాయని నేడు కుదవ వ్యాపారాలు మూతపడ్డాయని వడ్డీ వ్యాపారాలు తగ్గిపోయాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నాగార్జున, సీసీ ప్రసాద్, సీసీ ఆనంద్, సీసీ విశ్వనాథ్, మహిళా సంఘ గ్రూపులు పాల్గొన్నారు.

17వేల మెట్రిక్ టన్నుల శనగ సేకరణే లక్ష్యం

కర్షకులకు ఆర్థిక ప్రయోజనమే ధ్యేయం: ప్రభుత్వ సలహాదారు తిరుపేల్ రెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం కర్షకుల ఆర్థిక పరిపుష్టి కోసం గట్టిగా కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ ముఖ్య సలహాదారు తిరుపేల్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులోని శనగల సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడి శనగల తూకం విధానాలను, వాటి నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడి రైతులతో ఆయన కొద్దిసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా తిరుపేల్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 17వేల మెట్రిక్ టన్నుల శనగలను సేకరించడమే లక్ష్యంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో క్వింటా బుడ్డశనగ రూ.4400లుగా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా రూ.5335 మద్దతు ధర ప్రకటించడం ద్వారా రైతులకు ఆర్థిక ప్రయోజనం లభించినట్లు అయిందని ఆయన గుర్తుచేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి అందుకు అనుగుణంగా పథకాలు ప్రవేశపెట్టి రైతులకు ప్రయోజనం చేకూరుస్తున్నారని ఆయన చెప్పుకొచ్చారు. బుడ్డశనగ రైతులు తమ పంటను బహిరంగ మార్కెట్‌లో కాకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోని సేకరణ కేంద్రాలలో విక్రయించి ఆర్థికంగా లబ్ది పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లె రామచంద్రారెడ్డి, వెంకటాపురం రామచంద్రారెడ్డి, మార్కెట్ యార్డు కమిటీ వైస్ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, ఎర్రగుడిపాడు కేశవరెడ్డి, పలువురు రైతులు, పాల్గొన్నారు.

వివేకా హత్య కేసు వివరాలన్నీ జగన్ వైపే: తులసిరెడ్డి

విశాలాంధ్ర- వేంపల్లె: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసు వివరాలన్నీ ముఖ్య మంత్రి జగన్ వైపే వేలెత్తి చూపిస్తున్నా యని ఏఐసిసి ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకా హత్యకేసులో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డితో పాటు ఆయన సతీమణి వైఎస్ భారతిని కూడా విచారిస్తే సమస్త సందేహాలు తొలగిపోతాయన్నారు. కావున వారిని కూడా విచారించాలని సీబీఐని కోరుతున్నారనన్నారు. వివేకా హత్య జరిగే సమయానికి ప్రతిపక్షంలో ఉన్న జగన్ అప్పట్లో కేసు విచారణ సీబీఐ కావాలని అడిగి అధికారం చేపట్టిన తర్వాత వద్దని తెలపడంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. వివేకా హత్య కేసులో ఐదో నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిని వైసీపీ నుంచి ఎందుకు తప్పించలేదో వైసీపీ నాయకుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మొదటి ముద్దాయిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డి పై రాష్ట్ర పోలీసులు సకాలంలో ఎందుకు చార్జిషీటు వేయలేదని ప్రశ్నించారు. అలాగే సీఐ శంకరయ్య వాగ్మూలం ఇచ్చేదానికి సిద్ధపడి, వెనక్కి తర్వాత ఆయన సస్పెన్షన్ రద్దు చేసి ప్రమోషన్ ఎందుకు ఇచ్చారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలు లేకుండా రాష్ట్ర పోలీసులు సిబిఐ అధికారిపై కేసు పెట్టగలరా అని మరోమారు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్ వ్యక్తిగత కేసులను, ప్రభుత్వ కేసులను, వివేకానంద రెడ్డి హత్య కేసులో ముద్దాయిల తరుపున నిరంజన్ రెడ్డి అనే ఒకే లాయర్ వాదించడం వాస్తవం కాదా అన్నారు. వివేకా హత్య కంటే ముందు ఆ తర్వాత జగన్ తోను, భారతీతోనూ అవినాష్‌రెడ్డి మాట్లాడినట్లు కాల్‌డేటా స్పష్టంచేస్తోందన్నారు. అన్ని దారులు రోమ్ నగరం వైపు ఉన్నట్లు పై వివరాలన్నీ ముఖ్యమంత్రి జగన్ వైపు చూపిస్తున్నాయని, అందరి సందేహాలకు నివృత్తి కావాలంటూ జగన్‌రెడ్డి, భారతీలను కూడా విచారించాలని సీబీఐకి ఆయన విజ్ఞప్తిచేశారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పట్టణ పరిధిలోని పాతమార్కెట్‌లో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పులివెందుల నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని 26వ వార్డు కౌన్సిలరు లక్ష్మిప్రసన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. భాస్కర్‌రెడ్డికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారు వీరాంజనేయస్వామి వారిని వేడుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, పౌరసరఫరాశాఖ రాష్ట్ర డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, వైసీపీ నాయకులు వై పద్మనాభరెడ్డి పాల్గొన్నారు.

పెన్షన్ దారులకు రేషన్ కార్డు మంజూరు హర్షనీయం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రభుత్వ మాజీ రిటైర్డ్ ఉద్యోగులకు పదివేల లోపు వస్తున్న వారికి రేషన్ కార్డులను మంజూరు చేయడం సంచలనాత్మకం అని రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి కొనియాడారు. ప్రస్తుతము రేషన్‌కార్డుల మంజూరులో చిన్నపాటి పెన్షన్ తీసుకున్నటువంటి ఉద్యోగస్తులకు గతంలో రేషన్ కార్డులు మంజూరును చేయకపోవడంతో వారు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి విన్నవించుకోవడం జరిగింది. జగన్మోహన్ రెడ్డి చిన్న స్థాయిలో ఉన్నటువంటి రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు పింఛనుదారులకు రేషన్ కార్డులను ఏర్పాటు చేసేందుకు ఒక కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి వారికి అన్ని విధాల ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక లావాదేవీలు అందేలా కృషి చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ సుబ్బారెడ్డి పత్రిక ముఖంగా తెలిపారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పార్టీకి విధేయుడుగా ఉంటూ పని చేస్తా: కొండు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైఎస్ఆర్సిపి అనుబంధ విభాగాలలో వైఎస్ఆర్సిపి సేవాదళ్ జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు సీఎం జగన్మోహన్ రెడ్డికి, ఎంపీ అవినాష్ రెడ్డికి, డిప్యూటీ సీఎం అంజాద్ భాషకు, మేయర్ సురేష్ బాబుకు, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డికి జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి కొండు సమర్‌నాథ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి జిల్లా సేవా దళ్ అధ్యక్షునిగా కొండు. సమర్ నాథ్ రెడ్డి అను నన్ను నియమించినందుకు పార్టీకి నా వంతు సహాయ సహకారాలు అందించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

ఘనంగా గృహ ప్రవేశ వేడుక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వైసీపీ సీనియర్ నేత ప్రముఖ నాపరాళ్ల వ్యాపారి ఎర్రి రాజా రెడ్డి గృహ ప్రవేశ వేడుక గురువారం ఘనంగా జరిగింది. కడప రోడ్డులోని రెడ్డినగర్‌లో నూతనంగా నిర్మించిన గృహంలో సాంప్రదా యబద్దంగా ప్రత్యేకపూజలతో పాటు సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు ఈ పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. రాజారెడ్డి మండల పరిధిలోని నిడిజువ్వి గ్రామనివాసి. మాజీ మంత్రి ఎంవి మైసూరారెడ్డికి సమీప బంధువు కావడం, ప్రస్తుత ఎమ్మెల్యే డా.మూలెసుధీర్‌రెడ్డికి ప్రధాన అనుచరుడుగా గుర్తింపు పొంది ఉండడంతో అతడి గృహ ప్రవేశ వేడుకకు పెద్ద ఎత్తున వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు తరలివచ్చారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారురెడ్డి, అర్బన్ సీఐ మంజునాధరెడ్డి, ఎస్ఐలు వెంకటకృష్ణయ్య, సంజీవరెడ్డితో పాటు మండల వైసీపీ ఇన్‌చార్జి సురేంద్రారెడ్డి తదితరులు హాజరై రాజారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఆహుతులకు రాజారెడ్డి పెద్ద ఎత్తున విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి హాజరైన వారిని ఎమ్మెల్యే పేరుపేరున పలుకరించడం కనిపించింది. రబీ సీజన్ పంటల దిగుబడి, గిట్టుధరలపై రైతులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకోవడం విశేషం.

పుల్లారెడ్డి ఉన్నత పదవులు అధిరోహించాలి : జడ్పీటీసీ బాలయ్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తిప్పలూరు సహకార పరపతి సంఘం అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న ఎస్.పుల్లారెడ్డిని వైసీపీ జిల్లా అనుబంధ సంఘాల నియామకాలలో భాగంగా సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఎర్రగుంట్ల జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య హర్షం వ్యక్తం చేస్తూ గురువారం తన కార్యాలయంలో పుల్లారెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలపడంతో పాటు భవిష్యత్‌లో మరిన్ని రాజకీయ పదవులు అధిరోహిం చాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు పుల్లారెడ్డికి పూలమాల లు వేసి అభినందించారు. పుల్లారెడ్డి మాట్లాడుతూ పార్టీ అనుబంధ విభాగాల రాష్ట్ర కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పార్టీ ఆదేశానుసారం తనను నియమించడం పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పార్టీ పటిష్టతకు తోడ్పడుతానని స్పష్టం చేశారు.

ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని చదిపిరాళ్ల గ్రామ పంచాయతీలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం తెలుగుదేశం జిల్లా ఉపాధ్యక్షుడు అంకిరెడ్డి మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖాదర్‌భాష మండల టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఆ గ్రామంలో "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటి ఇంటికి వెళ్ళి ఈ ప్రభుత్వంలో చదివిపిరాళ్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అభిప్రాయాలు తెలుసుకుని, పార్టీ ఇచ్చిన అభిప్రాయ సేకరణ పత్రంలో వివరములు సేకరించి, పార్టీ నిర్దేశించిన ఫోన్ నెంబర్ 9261292612కి మిస్డ్ కాల్ ఇవ్వమని,రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి పుత్తా నరసింహారెడ్డిని గెలిపించాలని కోరిన తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఈ కార్యక్రమంలో మాజీ ఉపఎంపిపి వాసుదేవరెడ్డి, రైతు నాయకుల చాపాడు ప్రభాకర్ రెడ్డి నగర అధ్యక్షుడు దివాకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, యువత నాయకులు ఎర్రబల్లి చిన్నసుబ్బారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి శ్రీనివాసరెడ్డి,సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీను, కులాయప్ప, జగన్, చంటి,కాపు ప్రచార నాయకులు దాది రామయ్య, చెన్నకృష్ణారెడ్డి శంకర్ యాదవ్, మండ్ల శ్రీనివాసులు, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు మెరిన్ ప్రసాద్, కదిరయ్య, జిల్లా ఐటీడీపి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

వివేకా హత్య కేసులో సీబీఐ తీరుపై వైసీపీ నిరసన గళం

అవినాష్‌రెడ్డిపై అపద్దాల రాతలంటూ ఆగ్రహం- పూలంగళ్ల వద్ద పత్రికా ప్రతుల దహనం

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ అనుసరిస్తున్న తీరుపై వైసీపీ శ్రేణులు నిరసన గళంవిప్పారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిపై విషపురాతలు, అపద్దాల రాతలు రాస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తంచేస్తూ రెండు ప్రధాన పత్రిక ప్రతులను స్థానిక పూలంగళ్ల వద్ద రెండు ప్రధాన పత్రికల ప్రతులను దగ్ధం చేసిన సంఘటన పులివెందుల పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ వివేకా హత్య కేసులో సీబీఐ ఏకపక్షంగా విచారణ సాగిస్తుందన్నారు. వైఎస్ అవినాష్‌రెడ్డి కుటుంబ సభ్యులను దెబ్బతీయడానికి ఈనాడు, ఆంధ్రజ్యోతి దినపత్రికలకు అదేపనిగా కూడబలుక్కుని విషపురాతలు రాస్తున్నాయంటూ ధ్వజమెత్తారు. వివేకా హత్య కేసులో అవినాష్‌రెడ్డిని ఉద్దేశపూర్వకంగా ఇరికించే ప్రయత్నాలు సాగుతున్నాయని వారు దుయ్యబట్టారు. టిడిపి చెప్పినట్లుగా సీబీఐ విచారణ సాగిస్తుందని వెల్లడించారు. విచారణ తీరు చూస్తే సీబీఐ అధికారులపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. వివేకా హత్యలో పిఏ కృష్ణారెడ్డి, కువైట్ గంగాధర్‌రెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డిలను సీబీఐ అధికారులు బెదిరింపులకు గురిచేశారని వారు ఆరోపించారు. అపద్దాలతో స్టేట్‌మెంటు ఇచ్చేందుకు ఎవ్వరూ ముందుకు రాకపోవడంతో యల్లో మీడియా టిడిపి నేతల కల్పితాల ఆధారంగా సీబీఐ విచారణ చేపట్టడం అభ్యంతరకరమన్నారు. వాస్తవాలను బయటకు తీసుకురావాల్సిన సీబీఐ అధికారులు ఒక వ్యక్తిని మాత్రమే టార్గెట్ చేయడం విచారణ ఏకపక్షతీరుకు నిదర్శమన్నారు. వివేకా మరణం గురించి అవినాష్‌రెడ్డికి తెలిపింది ఆయన బావమరిది శివప్రకాష్‌రెడ్డి అన్నారు. కానీ వాస్తవాలను వెలుగులోకి రాకుండా సునిల్‌యాదవ్ హత్య విషయం ముందే తెలుసుకుని అవినాష్‌రెడ్డి ఇంట్లో ఉన్నారంటూ ఆ రెండు పత్రికలు విషపురాతలు రాయడం దారుణమన్నారు. వివేకా రాసిన లెటరు సీబీఐ ఎందుకు దాస్తోందని వారు ప్రశ్నించారు. సీబీఐకోర్టుఉ సమర్పించిన కౌంటరు బెయిల్ కాపీలు కోర్టుకు చేరక ముందే యల్లో మీడియా అచ్చువేయడంపై వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కట్టుకథలకు ఎవ్వరు భయపడేదిలేదని వారు స్పష్టంచేశారు. ఇప్పటికైనా సీబీఐ అధికారులు నిష్పక్షపాతంగా విచారణ సాగించాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అవినాష్‌రెడ్డి మాత్రం వివేకా కేసులో కడిగిన ముత్యంలా బయటకు వస్తారని వారు ఆశాభావం వ్యక్తంచేశారు.

తప్పుడు కథనాలు ప్రచురించడం బాధాకరం

నగర మేయర్, వైసీపీ అధ్యక్షులు సురేష్‌బాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎల్లో మీడియా తప్పుడు కథనాలపై కడప నగర మేయర్ వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ బాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సందర్భంగా పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఈనాడు, ఆంధ్రజ్యోతి పని కట్టుకుని అవస్తవాలను ప్రచురిస్తున్నాయన్నారు. మాజీ మంత్రి వైఎస్ వివేక హత్య కేసుకు సంబంధించి తప్పుడు వార్తలు ఎల్లో మీడియా ప్రచురించడం బాధాకరమన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ నేతల మనోభావాలు దెబ్బ తినేలా వార్తలు రాయడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా వాస్తవాలను బయట పడేందుకు సీబీఐ దర్యాప్తు వేగవంతం చేయాలని కోరుతు న్నామన్నారు. ఈ హత్య కేసులో నిందితులను త్వరగా గుర్తించా లని, విచారణ జరుగుతున్న సమయంలో అవాస్తవ కథనాలు వేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పులి సునీల్ కుమార్, నారపరెడ్డి సుబ్బారెడ్డి, వైసీపీ బీసీ విభాగ అధ్యక్షుడు బంగారు నాగయ్య, కార్పొరేటర్లు డివిజన్ ఇన్చార్జిలు రామలక్ష్మణ రెడ్డి, చెన్నయ్య, సుదర్శన్ రెడ్డి, ఆర్‌వి రమణ, ఏళ్లరెడ్డి, బండి ప్రసాద్, కిరణ్, ఎస్‌ఎండి షఫీ, మేసా ప్రసాద్, తోటకృష్ణ, నాగరాజు, శ్యాంసన్, అర్జున్, షఫీ, గోపాల కృష్ణ, చైతన్య, సంపత్, లక్ష్మి నారాయణ, శివ పాల్గొన్నారు.

వైకాపా ప్రభుత్వంలో ప్రజలకు కష్టాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలకు కష్టాలు ఉన్నాయని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని నడింపల్లిలో రోజు ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా 30వ రోజు టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి నిరుద్యోగులకు మోసం చేశారని అన్నారు. ఈ వైకాపా ప్రభుత్వం ఒక్క పరిశ్రమ అయినా స్థాపించారా అని ప్రశ్నించారు. ప్రొద్దుటూరులో అభివృద్ధి ఏం జరగలేదని అన్నారు. ఒక్క ఛాన్స్‌తో మన రాష్ట్రం వెనక్కు వెళ్లిందని అన్నారు. పెరిగిన నిత్యావసరాల ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అపద్ధపు వాగ్దానాలు చెప్పి వైకాపా అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రొద్దుటూరులో అవినీతి పెరిగిపోయిందని, మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం లాంటివి ఎక్కువ అయ్యాయని అన్నారు. రోజుకొక ప్రజా విధానాలతో ప్రజలపై ఆర్థిక భారాలను మోపుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్, తాటిశ్రీనివాసులు యాదవ్, మేరువా మూర్తి, సింగనమల బాబయ్య, బాబయ్య, అనిమేళ బాబయ్య, నడింపల్లె దస్తగిరితో పాటు పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయల్ రషీద్ ను ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలి: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : 1971 నుండి 1995 వరకు కడప జిల్లాలో రాజకీయ పార్టీ నాయకుల, జిల్లా అధికారుల, స్వచ్ఛంద సేవా సంస్థల కార్యక్రమాలలో ఫోటోలను ఉచితంగా తీసి ఆంధ్ర పత్రిక, ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి దినపత్రికలకు ఉచితంగా పంపే ఫ్రీలాన్స్ ఫోటో జర్నలిస్టు షేక్ అబ్దుల్ రాయల్ రషీద్ సేవలు ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం ఇటీవలన అనారోగ్యంతో మృతి చెందిన రాయల్ రషీద్ గృహం వెళ్లి వారి కుటుంబ సభ్యులను తన వంతుగా పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. తనకెంతో ఇష్టమైన ఫోటోగ్రఫీ వృత్తిని చేపట్టిన రాయల్ రషీద్ ఫ్రీలాన్స్ ఫోటోగ్రాఫర్ గా జర్నలిస్టుగా దినపత్రికలకు ఎంతో సేవలందించారని కావున అధికారులు, సమాచార శాఖకు సంబంధించిన వారు కూడా తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. రాయల్ రషీద్ తనయులు తన తండ్రి లాగా ఫ్రీలాన్స్ ఫోటోగ్రాఫర్లుగా సేవలందిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమాని పోలుదాసు కృష్ణమూర్తి, సంఘ సేవకులు సలావుద్దీన్, టిడిపి రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు జిలాని భాష, సయ్యద్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సోలార్ వీధి దీపాలు ఏర్పాట్లు

విశాలాంధ్ర - కమలాపురం : నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు వీర శివారెడ్డి తనయుడు మాజీ జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మండలంలోని కోగటం గ్రామంలో సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మాజీ శాసనసభ్యుడు జి వీర శివారెడ్డి ఆయన తనయుడు జిల్లా డిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ అనిల్‌కుమార్ రెడ్డిలు ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు వారు సహాయం చేస్తుంటారని గ్రామస్థులు కొనియాడారు. అంతకుముందే వారికి కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ స్థాయిలో సత్తా చాటిన విజ్ డమ్ విద్యార్థులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : జాతీయ స్థాయిలో నేపాల్‌లో హెూరాహెూరీగా జరిగిన స్కేటింగ్ పోటీలలో విజ్ డమ్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. 3 తరగతి, 2 తరగతి చదువుతున్న ఎం.రేవంత్ కుమార్, పునీత్ రాయ్ ఇద్దరు విద్యార్థులు తమ ప్రతిభతో బంగారు పతకాలు, గణపతి షీల్డ్స్ సాదించారని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ టి.ప్రదీప్ తెలిపారు. బంగారు పథకాలు సాదించిన విద్యార్థులను కరస్పాండెంట్ డాక్టర్ టి.ప్రదీప్, అడ్మిన్ డైరెక్టర్ టి.మదన్‌మోహన్ అభినందించారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



జగన్ రెడ్డి పాలన పోవాలి చంద్రన్న పాలన రావాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 41 వడివిజన్ రవీంద్రా నగర్ యందు తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు భర్మతుల్లా, వార్డ్ ఇన్చార్జ్ షేక్ అబ్జల్ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వి.ఎస్ అమీర్ బాబు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి యస్.గోవర్ధన్ రెడ్డి నగర అధ్యక్షులు సానపురెడ్డి శివ కొండారెడ్డి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వికాష్ హరి క్రిష్ణ, రైతు నాయకుడు లక్ష్మిరెడ్డి మాట్లాడుతు జగన్మోహన్ రెడ్డి ఇచ్చే సంక్షేమం అనుకుంటే మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, బిసిల ఉజ్వల భవిష్యత్ ఎదుగుదలకు ప్రతిబంధకం. లక్షలాది ఎస్సీ, ఎస్టీల ఎదుగులకు, చేయూతకు కేటాయించిన 7,000 కోట్లును నవరత్నాలుకు మళ్ళించడం క్షమించరాని ద్రోహం. ఎస్సీ, ఎస్టీ లను కేవలం ఓటు బ్యాంకుగా చూసే జగన్మోహన్ రెడ్డిని నమ్మితే నట్టేట మునిగినట్టే వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై ఇంటింటికి తిరగుతుంటె ,ప్రజలు నానా తిప్పలు పడుతున్నారని వారందరికి అండగా తెలుగుదేశం పార్టీ అండగా వుంటుందని మైనార్టీలు దళితులు బిసిల పట్ల సవతి తల్లి ప్రేమ చుపిస్తు వైసీపీ వైసీపీకి చిత్తశుద్ధి లేదని తొందరలోనే చమరగీతం పాడుతారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యధర్శి సానపు రెడ్డి రవిశంకర్ రెడ్డి, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, మాజీ సర్పంచ్ పోన్నోలు రాంప్రసాద్ రెడ్డి (బుజ్జీ), రాష్ట్రనాయకులు కోమ్మలపాటి సుబ్బరాయుడు, మాసా కోదండరామ్, వరప్రసాద్, మాసాపేట శివ, నభికోట్ శ్రనివాసులు, సుధాకర్ యాదవ్, జమిల్, అనిల్ కుమార్ శంకర్ రెడ్డి సురేష్, విశ్వనాథ్, వార్డు ఇన్చార్జులు, మురికినాటి రామంజనేయులు, భరత్ ఖాజాపీర్, తెలుగు మహిళ నాయకురాలు పోన్నోలు సుముత్రా రెడ్డి, మురికినాటి సునీతా, టిడిపి నగర నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నీటి సరఫరాలేక ఇక్కట్లు

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్‌కాలనీలో చేపట్టిన జగనన్నకాలనీ నిర్మాణాలకు నీటి సరఫరాలేకపోవడంతో లబ్దిదారులు ఇక్కట్లు పడుతున్నారు. అధికారులు మాత్రం ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలని ఒక వైపు ఒత్తిడి తెస్తున్నా ఆ మేరకు నీరు సరఫరా కాకపోవడం వారిని ఇబ్బందులకు గురిచేస్తోంది. మౌళిక సదుపాయాల కల్పనలో అధికారులు ఏ మాత్రం సహకరించడంలేదని లబ్దిదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఇంటి నిర్మాణాలు త్వరతగతిన పూర్తి చేయాలంటే వెంటనే నీటి సరఫరాను పునరుద్దరించాలని లబ్దిదారులు ఈ సందర్భంగా కోరారు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం తువ్వపల్లే గ్రామ సమీపంలోని మామిడి తోట లో యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య, మృతి చెందిన యువకుడి గ్రామం ఉప్పుగుంటపల్లె, ఘటనా స్థలానికి చేరుకున్న ఉప్పుకుంటపల్లె గ్రామస్తులు, పోలిసులు, ఆత్మహత్య లేక ఇతర కారణాలు ఏవైనా ఉన్నాయా అని విచారిస్తున్న పోలీసులు.

విద్యుత్‌షాక్‌తో ఇద్దరు పిల్లలు మృతి

విశాలాంధ్ర-చెన్నూరు : స్థానిక పోలీసుస్టేషన్ పరిధిలోని ఖాదర్‌ఖాన్ కొట్టాల గ్రామంలో విద్యుత్ షాక్‌తో ఇద్దరు పిల్లలు మృతి చెందినట్లు స్థానిక ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు గురువారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల మధ్య రాయచోటి శివకుమార్, వెంకటలక్షుమ్మల ఇంటి పైన వారి అక్కాచెల్లెళ్ల పిల్లలైన వెంకట శశాంక్ (12), మనోజ్ (4) ఆడుకుంటూ రేకుల షెడ్డుపైకి వెళ్లి పొరపాటున విద్యుత్ మెయిన్ లైన్ తగిలి వెంకటశశాంక్‌కు తగలడంతో పరిగెత్తుకుంటూ వెళుతున్న మనోజ్ కూడా వెంకటశశాంక్‌ను పట్టుకోవడంతో ఇద్దరికీ విద్యుత్ షాక్ తగిలి మృతి చెందారు. సంఘటనా స్థలాన్ని డీఎస్పీ వెంకటశివారెడ్డి వచ్చి పరిశీలించారు. ఆ పిల్లలిద్దరినీ వెంటనే రిమ్స్ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి మరణించినట్లు ధృవీకరించారు. కేసు నమోదు చేసి విచారిస్తామన్నారు. దీంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నారు.

రెండవ రోజూ కొనసాగిన పెట్రోల్ బంకుల తనిఖీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల ప్రాంతంలోని పెట్రోల్ బంకులను రెండవ రోజు గురువారం కూడా తనిఖీ చేశారు. మండల తాహసీల్దార్ నాగేశ్వరరావు సారధ్యంలో రీడింగ్ నమోదు, యంత్రాల పనితీరు, పెట్రోల్ నాణ్యత, అక్కడి రికార్డులను పరిశీలించారు. ఇంధనం నింపుకునేందుకు అక్కడికి వచ్చిన వాహనదారులతో అధికారులు మాట్లాడడం కనిపించింది. ఇంధన వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తాహసీల్దార్ పెట్రోల్ బంకుల నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ యంత్రాంగం, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోపణలు అవాస్తవం: మాజీ ఎంపీటీసీ శశికళ

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: వివేకా హత్య కేసుకు సంబంధించి తనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తమని మాజీ ఎంపీటీసీ శశికళ ఖండించారు. ఆ మేరకు ఆమె గురువారం మీడియాకు వివరించారు. వివేకా హత్య జరిగిన రోజు తాను వివేకా ఇంటి వద్దకు వెళ్లాలని, అక్కడ కడప ఎంపీ అవినాష్‌రెడ్డిని చూసినట్లు రెండు పత్రికల్లో గురువారం ప్రచురితమైన వార్తలు పూర్తిగా అపద్దమని చెప్పారు. తనపై ఆ రెండు పత్రికలు నిరాధారమైన ఆరోపణలు చేయడం సబబుకాదని, తనపై వచ్చిన అసత్య ఆరోపణలను ఖండిస్తున్నట్లు శశికళ తెలిపారు.

రామాలయంకు ఎమ్మెల్యే భూమి పూజ

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం తిప్పిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలోని టి కొత్తపల్లి గ్రామంలో పురాతన రామాలయం శిదిలావస్థకు రావడంతో కొత్త రామాలయంకు ఎండోమెంట్ డిపార్టుమెంటు ద్వారా 39 లక్షలు శాంక్షన్ అయినది రామాలయంనకు గౌరవనీయులు లైన మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి చేతులు మీద రామాలయం నకు భూమి పూజ ఆయు పూజ,కార్యక్రమలు చేసినారు ఈ పూజ కార్యక్రమం కు మార్కెట్ యార్డ్ చైర్మెన్ శ్రీమన్నారాయణ రెడ్డి, సిడికెట్ బ్యాంకు చైర్మెన్ సుధాకర్ రెడ్డి , ఎంపీపీ రఘు రామి రెడ్డి , ఏక్స్ ఎంపీపీ బండి నాగేంద్ర ప్రసాద్ , ఎంపీటీసీ ప్రసాద్ , ఓనిపెంట ఎంపీటీసీ ఈర్షద్ , ఇడగొట్టు శేషు,కొత్తపల్లి గ్రామ ప్రజలు రామాలయం కమిటీ మెంబెర్స్ ధర్మకర్త బండి సుబ్బారావు,తిప్పిరెడ్డిపల్లి కొత్తపల్లి సర్పంచ్ బండి నాగేంద్ర బాబు పాల్గొని పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు.

అలంఖాన్ పల్లెలో మరో మద్యం షాపు వద్దు :సిపిఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరం 49వ డివిజన్ పరిధిలోని ఆలంఖాన్ పల్లెలో ఇళ్ళ మధ్య మరో మద్యం షాపు ఏర్పాటు తగదని సిపిఐ నగర కార్యదర్శి యస్. వెంకటశివ పేర్కొన్నారు. గురువారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం నందు సిపిఐ నాయకులు స్థానికుల సంతకాలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెంకటశివ మాట్లాడుతూ ఆలంఖాన్‌పల్లెలో ఎస్సీ కాలనీకి ఎదురుగా ప్రభుత్వ మద్యం షాపు ఏర్పాటు చేస్తుండటం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే ఆలంఖాన్‌పల్లె సమీపంలో 3 మద్యం దుకాణాలు ఉండగా మరో మద్యం షాపు ఏర్పాటు చేస్తుండటం దారుణమన్నారు. ఊరి మధ్యలో నివాసిత ప్రాంతంలో ఈ రకంగా ప్రభుత్వమే మద్యం షాపు ఏర్పాటు చేయడం వల్ల సంబంధిత ప్రజానీకానికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని పేర్కొన్నారు. తక్షణమే అక్కడ మద్యం షాపు ఏర్పాటును విరమించుకోవాలని, లేకపోతే స్థానిక ప్రజానీకంతో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం సమర్పించిన వారిలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి కె సి బాదుల్లా, ఆలంఖాన్ పల్లె సిపిఐ నాయకులు చెంచయ్య, నాగరాజు, సోమారపు సుబ్బరాయుడు, నగర కార్యవర్గ సభ్యులు భాగ్యలక్ష్మి,వీరాంజనేయులు, మైనుద్దిన్ తదితరులున్నారు.

సజ్జలకు గ్రామీణ వైద్యుల వినతి

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: ప్రభుత్వ సలహా దారు సజ్జల రామకృష్ణా రెడ్డికి తమ సమస్యలను పరిష్కరించాలంటూ కోరుతూ గ్రామీణ వైద్య లు విన్నవించారు. ఆ మేరకు ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం గ్రామీణ వైద్యుల సంక్షేమం సంఘం నాయకులు కొండెటి శెట్టిసురేష్, డాక్టర్ పాపన్నరాయల్‌లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి ప్రతిపక్షనేతగా జగన్ పాదయాత్ర చేస్తున్న సమయంలో గ్రామీణ వైద్యులకు హామీనిచ్చారన్నారు. ఆ హామీని ఇప్పుడు నిలుపుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యుల తరుపున తాము వినతిపత్రంలో కోరామన్నారు. అలాగే ప్రస్తుతం గ్రామీణ వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలను సజ్జలకు వివరించామన్నారు. తమ సమస్యలను విన్నవించుకుందుకు జగన్‌ను అపాయింట్ కోరామన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంఘాలను కలుసుకుని ఒక సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సజ్జల సలహా ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌ను కలుసుకోవడం తో పాటు తమ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని సజ్జల హామీనిచ్చినట్లు వారు వెల్లడించారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి



విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరంలోని మునిసిపల్ ఉర్దూ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి సందర్శించి అక్కడ టెన్త్ పరీక్షలు రాసే విద్యార్థులతో సమావేశమై పబ్లిక్ పరీక్షల్లో పరీక్షల ఫోబియా పోగొట్టే దిశగా విద్యార్థులకు మోటివేషన్ స్పీచ్ ద్వారా విద్యార్థులలో మనో ధైర్యాన్ని ఆత్మ స్థైర్యాన్ని నింపారు. ప్రతి విద్యార్థి కష్ట పడి కాకుండా ఇష్టంతో చదవాలని తద్వారా అనుకునే లక్ష్యాన్ని చేరుకుంటారని ప్రతి విద్యార్థి లక్ష్యం పెట్టుకోవాలని లక్ష్య సాధన కోసం ప్రయత్నం చేయాలన్నారు. ఉపాధ్యాయులతో సమావేశమై పబ్లిక్ పరీక్షలు రాయబోయే ప్రతి విద్యార్థి పాస్ కావాలని పాస్ అయ్యే ప్రతి విద్యార్థి మంచి మార్కులు వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని ఫెయిల్ అయ్యే విద్యార్థులను ముందే గుర్తించి వారి కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారి పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టిన ప్రతి విద్యార్థి పాస్ అయ్యే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి పాలెం నారాయణ, సెక్టరియల్ అధికారి దశరథ రామిరెడ్డి, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఇలియాస్ ఆర్ట్ టీచర్ వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

రోగులకు బ్రెడ్లు పంపిణీ



విశాలాంధ్ర-పులివెందుల టౌన్: స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గురువారం రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. పులివెందుల నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని వార్డు కౌన్సిలర్లు మూలి గంగా మహేశ్వరరెడ్డి, పార్నపల్లె కిశోర్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సుదీర్ఘకాలం పాటు వైఎస్ భాస్కర్‌రెడ్డి ప్రజలకు అందించిన సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల హక్కుల పోరాట సమితి నూతన కమిటీ ఎన్నిక



విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మహా జననేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు. కడప జిల్లా ఒంటిమిట్ట మండలం వికలాంగుల హక్కుల పోరాట సమితి కడప జిల్లా అధ్యక్షులు దుంపలగట్టు మతయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీ. ఎన్నుకోవడం జరిగింది. ముఖ్య అతిథులుగా వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నం చిన్న సుబ్బయ్యయాదవ్, మహా జనా స్పెషలిస్ట్ పార్టీ కడప జిల్లా నాయకులు కొల్లపాటి మతయ్య మాదిగ పాల్గొన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి చిన్న సుబ్బయ్య యాదవ్ మాట్లాడుతూ వికలాంగులకు అన్ని విధాలుగా అండగా నిలబడతామని ఏ సమస్య వచ్చినా జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ మీ సమస్యలు పరిష్కరించడానికి మందకృష్ణ మాదిగ ముందుంటారన్నారు. అదేవిధంగా వికలాంగులకు ఇంటి స్థలాలు పింఛన్లు వ్యవసాయ భూములు. వికలాంగుల పెళ్ళికానుక. 2016 చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తొందర్లో ఒంటిమిట్ట మండలంలో వికలాంగుల సమస్యల పైన భారీగా మీటింగ్ ఏర్పాటు చేస్తామని నూతనంగా ఎన్నుకున్న కమిటీ పేర్లు. ఒంటిమిట్ట మండల అధ్యక్షులు కడప వెంకటసుబ్బయ్య, మండల ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, మండల ఉపాధ్యక్షులు దేవదానం, కోశాధికారి రామశేఖర్, మండల కార్యదర్శి రవి చంద్రారెడ్డి, మండల అధికార ప్రతినిధి వెంకటసుబ్బయ్య కొండయ్య, గఫూర్, మునయ్య, వెంకటసుబ్బయ్య తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రంనాయుడుకి ఘన నివాళులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మంత్రివర్యులు కీర్తిశేషులు ఎర్రంనాయుడు 66వ జయంతి కార్యక్రమాన్ని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, కడప నియోజకవర్గ ఇంచార్జ్ అమీర్‌బాబు ఆధ్వర్యంలో ఎర్రంనాయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రంనాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులకు ప్రజలకు గుర్తుండిపోయేలా విలువలతో కూడిన రాజకీయం, నిరంతరం బడుగు, బలహీన వర్గాల ప్రజలకోసం పాటుపడిన వ్యక్తి అని కొనియాడారు. ప్రతిఫలం ఆశించని ప్రజా సేవకు దాన గుణానికి ప్రతిరూపమని, ఎర్రంనాయుడు మనకి ఒక ఆదర్శవంతమైన జ్ఞాపకంగా మనతోనే మనలోనే ఉంటారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా చిన్న వయసులోనే నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి శ్రీకాకుళం ముద్దుబిడ్డగా ఉండి పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. తన కుమారుడు రామ్మోహన్ నాయుడు తండ్రి వారసత్వాన్ని పుచ్చుకొని శ్రీకాకుళం ఎంపీగా ప్రజలకు ఎంతో సేవ చేస్తూ, రాష్ట్రానికి రావలసిన హక్కుల కోసం పార్లమెంటులో ప్రస్తావిస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, మాజీ జీపీ గుర్రప్ప, 46వ డివిజన్ ఇంచార్జ్ భరత్ కుమార్, విశ్వనాథ్, అనిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

హోమ్‌గార్డుల రక్తదానం అభినందనీయం: సీఐ రాజు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: హెూమ్‌గార్డులు రక్తదానం చేయడం అభినందనీ యమని సీఐ రాజు కొనియాడారు. స్థానిక స్టేషన్‌లో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న హెూమ్‌గార్డుల అవగాహనా శిక్షణలో భాగంగా గురువారం స్నేహితఅమృతహస్తం సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సీఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజలను కాపాడటమే కాకుండా సామాజిక బాధ్యతగా రక్తదానం చేయడం గొప్ప విషయమన్నారు. రక్తదానం చేసిన హెూమ్ గార్డ్ లను అభినందించారు..రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దివ్య శ్రీ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితి లో రక్తం కోసం ఎంతోమంది ఎదురుచూస్తూ ఉన్నారని, ప్రతిఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావలసిన అవసరం ఉందన్నారు. రక్తదానం మాత్రమే కాదు అని అవతలి వారి ప్రాణాలు కాపాడే ప్రాణదాతలు అని కొనియాడారు. రక్తదానం చేసిన హెూమ్ గార్డ్ లకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ ఐ లు హుస్సేన్ బాషా, చిరంజీవి, ఏఆర్ ఏఎస్ఐ ఎస్ఎం బాషా, రక్తనిధి సిబ్బంది, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, సేవాసమితి సభ్యులు చాంద్ బాషా పాల్గొన్నారు.

ఆర్ఎస్‌యు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర -రాజంపేట: రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఎనిమిదవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆర్ఎస్యూ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ తెలిపారు. పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో మహాసభల లోగోను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ గత ఎనిమిది సంవత్సరాల నుంచి అనేక ఉద్యమాలు నిత్యం విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేక హెూదా, పోలవరం నిర్మాణం, కడప ఉక్కు పరిశ్రమ, విశాఖ రైల్వే జోన్,దుగ్గరాజపట్నం పోర్ట్, కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్స్, వైజాగ్-చెన్నై పారిశ్రామిక కారిడాల్ నిధుల లోటు భర్తీ, వెనుకబడిన జిల్లాలకు, ప్రాంతాలకు ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ కోసం రెవల్షనరీ విద్యార్థి సంఘం అనేక పోరాటాలు చేస్తూనే ఉందన్నారు.రెవల్యూషనరీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఎనిమిదవ మహాసభలు ఈనెల 26, 27 ,28 తేదీలలో మూడు రోజులపాటు ఒంగోలు పట్టణంలోని సిపిఐ భవన్ లో జరుగుతాయని విద్యార్థిని విద్యార్థులు, నిరుద్యోగులు, యువత ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నాయకులు అల్లి ,సుకుమార్,కిరణ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌గోపాల్ రెడ్డి విజయానికి ప్రచారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని రవీంద్ర నగర్, విలాసంబావి వీధి, నబికోట వీధిలో ఇంటింటా ప్రచారం చేస్తూ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డికి మద్దతుగా బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు చెమ్ము మియాపేట పొన్నూరు సుమిత్ర రెడ్డి, మాజీ సర్పంచ్ పొన్నోలు రాంప్రసాద్ రెడ్డి (బుజ్జి) లు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే పూర్వ వైభవం పరిపాలన వస్తుందని స్కూల్ ఉపాధ్యాయులను, ప్రతి ఓటర్కు వివరించారు. మీ మొదటి ప్రాధాన్యత ఓటు టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అయిన భూమి రెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టబద్దుల ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో రాజా, శివరాం రెడ్డి, జన, ప్రసాద్ రెడ్డి, మునీర్, పాల్గొన్నారు.

బుడ్డ శనగ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తిరుపాల్ రెడ్డి

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక మార్కెట్ యార్డ్ నందు ప్రభుత్వం సేకరిస్తున్న బుడ్డ శనగ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారు తిరుపాల్ రెడ్డి పరిశీల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న రైతులతో సమావేశమై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం సేకరిస్తున్న బుడ్డశనగలో 4శాతం నల్లగింజ ఉంటేనే కొనుగోలు చేయాలన్న నిబంధనలతో రైతులు నష్టపోతారని సలహాదారు దృష్టికి. రైతులు తీసుకురాగా గత డిసెంబర్ నెలలో కురిసిన అకాల వర్షాల వల్ల దాదాపు 10శాతం నల్లగింజ ఉందని వాటిని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరిన రైతులు. ప్రభుత్వ దృష్టికి, నార్ఫెడ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను వివరించి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారు తిరుపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి, డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ ఎం.వి సుబ్బారెడ్డి, ఉప ఎంపీపీ చెన్నకేశవరెడ్డి, మార్కెట్ యార్డ్ సభ్యుడు మరి సుబ్బన్న, మార్కెట్ యార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర-లింగాల: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని వైసీపీ కడప పార్లమెంటరీ సెక్రటరీ సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. పులివెందుల నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి 73వ జన్మదినం పురస్కరించుకుని స్థానిక జడలయ్య మఠం ఆవరణంలో గురువారం ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ వల్ల బహుళ ప్రయోజనాలు సిద్దిస్తాయన్నారు. వైఎస్ భాస్కర్‌రెడ్డి నిజాయితీగల నేతలు మరెంతో మందికి ఇలాంటివి మనం ఇచ్చే విలువైన కానక అన్నారు. భాస్కర్‌రెడ్డి సేవాతత్పరతను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో లింగాల మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ పెద్దకుడాల పెద్దమల్లు వెంకట సుబ్బారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు అంబకపల్లి బాబు రెడ్డి, వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, లోపటనూతల నాగభూషణ రెడ్డి , రామట్లపల్లి ఇంకిరెడ్డి జగన్ , అంబకపల్లి చెన్నకేశవరెడ్డి, వైఎస్సార్సీపీ యూత్ లీడర్ కేశంరెడ్డి శివకుమార్ రెడ్డి, కర్ణపాపయ్యపల్లె అంకాల్ రెడ్డి, లింగాల సర్పంచ్ అనిల్ కుమార్, కార్యకర్తలు లోకేశ్, బుజ్జి, రవి, రాజేష్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగాపురంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని లింగాపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాజారాం రెడ్డిలు పాల్గొన్నారు. ఈసంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసి పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. నవరత్నాలతో ప్రజలు ప్రభుత్వ పథఖాల ద్వారా లబ్ది పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెల రాజారాంరెడ్డి, పోరెడ్డి నరసింహారెడ్డి, కాకర్ల నాగశేశారెడ్డి, సొరి సుభాష్‌రెడ్డి, ఎంపీటీసీలు గోపాల్, నాగేంద్ర, కౌన్సిలర్లు కమాల్ బాష, మల్లికార్జున ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మంచి ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్రంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో ఇంటర్‌మీడియట్ విధ్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని కళాశాల కరస్పాండెంట్ బండి సుబ్బరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ మూర్తి, మైదుకూరు మేధా కళాశాల ప్రిన్సిపల్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు విజయ కుమారి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు లక్ష్మిదేవి, విశ్రాంత అధ్యాప కులు చెన్నారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళా శాల ప్రిన్సిపల్ బాలకృష్ణ, కళ్యాణ్ లు మాట్లాడుతూ జరగబోయే ఇంటర్ పరీక్షలలో విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. కళాశాల కు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావా లని అన్నారు. ప్రతి విధ్యార్థి పోటీతత్వంతో చదవాల ని అన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టా రు.

బాలుడి ఆచూకి కోసం గాలింపు

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని మచ్చుమర్రి గ్రామానికి చెందిన అరుణ్ కుమార్ అనే బాలుడు డిప్లొమా చదువుతూ ఈనెల 7వ తేదిన ఇంటి నుండి వెల్లిన వ్యక్తి అదృష్యం అయ్యాడు. కుటుంబసభ్యులు అంతా గాలించి ఎక్కడ ఆచుకి దొరకపోవడంతో ఈనెల 20వ తేదిన కొండాపురంలోని పోలీస్‌స్టేషన్ నందు కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. గురువారం గ్రామ సమీపంలోని గండికోట ప్రాజెక్టు వెనుక జలాల వద్ద బాలునికి సంబంధించిన చెప్పులు, ఫోన్‌ను గుర్తించడంతో కొండాపురం ఎస్ఐ సత్యనారాయణ సూచనమేరకు ప్రొద్దుటూరు రెస్క్యూ ఆపరేషన్ వారి సహకారంతో ఏఎస్ఐ ఉత్తమ్ రెడ్డి తన సిబ్బందితో కలిసి నీటిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఎలాంటి ఆచూకొ దొరకలేదని పోలీసులు తెలిపారు.

నాణ్యమైన కరెంట్ అందిస్తాం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రైతులకు, గృహవినియోగదారులకు, భారీ పరిశ్రమలకు గానీ నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామని ఏపీ ట్రాన్స్‌కో రెగ్యులేటరీ చైర్మన్ నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం దక్షిణ భారతదేశంలోనే అత్యంత అద్భుత కట్టడమైన కోదండ రామాలయాన్ని ఆయన సందర్శించారు. ఆయనకు టీటీడీ అధికారులు మేళతాళాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితులు నాగార్జునరెడ్డిని దుశ్శాలువతో సన్మానించి రామాలయ చరిత్ర, స్థల పురాణం క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా జడ్జిలు, ట్రాన్స్‌కో అధికారులు, ఒంటిమిట్ట సీఐ పురుషోత్తమరాజు, ఎస్ఐ మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



కత్తి నరసింహారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి
సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ల్ నరసింహులు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కత్తి నరసింహారెడ్డిని, పట్టభద్రులు అభ్యర్థి పోతుల నాగరాజును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నరసింహులు కోరారు. అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలంలోని తిమ్మసముద్రం మడితాడు, రాయవరం, జీకే రాచపల్లి, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సిపిఐ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఉద్యమ నాయకులను చట్టసభలకు పంపించాలని కోరారు. అధికార పార్టీ డబ్బు కట్టలతో రాజ్యాధికారం కోసం ఉపాధ్యాయులను, విద్యావంతులను మభ్య పెట్టేందుకు వస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కత్తి నర్సింహారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోతుల నాగరాజును గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించే వ్యక్తులకు ఓటు వేయాలని కోరారు. సుండుపల్లి మండలం జీకే రాజుపల్లెకు చెందిన వ్యక్తి, ఉద్యమకారుడు, వివాద రహితుడు అయిన కత్తి నరసింహారెడ్డిని బలపరచాలని, మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు విశ్వనాథ నాయక్, ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

148 బస్తాలు రేషన్ బియ్యం సీజ్

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రంలోని పెద్దూరు రోడ్డు ఓ ప్రయివేట్ బిల్డింగ్ లో 148 బస్తాలు (7012 కే.జీ లు)రేషన్ బియ్యం సీజ్ చేసినట్లు విజిలెన్స్ అండ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు రెడ్డెప్ప,రామకృష్ణ లు తెలిపారు. శనివారం గాలివీడు బస్టాండ్-పెద్దూరు మధ్యలో రేషన్ బియ్యం నిల్వ ఉన్న సమాచారం అందుకున్న అధికారులు స్థానిక తహశీల్దార్ దైవాదీనం,డిటి తిమ్మారెడ్డి లతో కలిసి దాడి చేసి 148 బస్తాలు బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పెద్దూరు లో వుండే ఎఫ్ పి షాప్ కి తరలించి క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

టీడీపీ అగ్రనేత కిషోర్‌కు ఘనస్వాగతం

విశాలాంధ్ర-పీలేరు:- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ జనం మెచ్చిన నేత మంచి మనిషి టిడిపి అగ్ర నేత ముఖ్య నాయకుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి కె.వి పల్లెలో గురువారం కె.వి పల్లి మండలానికి చెందిన రాజంపేట పార్లమెంటరీ కార్య నిర్వాహక కార్యదర్శి కుప్పం రవిచంద్ర రెడ్డి గజమాలతో ఘనంగా సత్కరించారు కె.వి పల్లె మండలంలో కుప్పం రవిచంద్ర రెడ్డి అనుచరులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి ఘన స్వాగతం పలికారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

విశాలాంధ్ర- నిమ్మనపల్లి: మదనపల్లి నియోజకవర్గంలో నిమ్మన పల్లి మండలం, కందూరు రోడ్డులో గురువారం సాయంత్రం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. నిమ్మనపల్లికి చెందిన బాబ్జి 28 సొంత పని మీద ద్విచక్ర వాహనములు కందూరు రోడ్డులో వెళ్లి తిరిగి నిమ్మనపల్లి కి వస్తుండగా మార్గమధ్యంలోని నిమ్మనపల్లి జడ్పీ హైస్కూల్ సమీపంలోని చెరువు కట్ట మరవలో ఎదురుగా వస్తున్న మర్యాద ద్విచక్ర వాహనం బాబ్జాన్ ను ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని 108 సిబ్బంది అమర్ నారాయణ, రెడ్డి జస్వంతులు హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్సల అనంతరం బాబ్జాన్ పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం వెంటనే అతని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై నిమ్మనపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా గంటా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-నందలూరు :: తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గంటా నరహరి జన్మదిన వేడుకలను నందలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం (ప్రవీణ్ బ్రిక్స్) లో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో కేకులు కోసి ఉత్సాహంగా అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ మాట్లాడుతూ గంట నరహరి మంచి సేవ దృక్పథం ఉన్న వ్యక్తి అని బిజినెస్ లోను 2017,2018 సంవత్సరాలకు సంబంధించి యువ పారిశ్రామికవేత్తగా రాష్ట్రపతి చేత అవార్డు అందుకొన్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎందరో యువకులకు ఆదర్శంగా నిలిచిన నాయకుడు గంటా నరహరి అని కొనియాడారు. ప్రజలకు సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో నారా చంద్రబాబు నాయుడు విజన్ చూసి ఆయన తెలుగుదేశం పార్టీలో చేరడం, ఆయన సేవ దృక్పథం చూసి చంద్రబాబు నాయుడు రాజంపేట పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారన్నారు. రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తిరుపతయ్య, మండల ప్రధాన కార్యదర్శి గొబ్బిళ్ళ సుబ్బరాయుడు, నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడు గంధం గంగాధర్, సీనియర్ టిడిపి నాయకులు మోడపోతుల రాము, నాయకులు బి ఎస్ శంకర్, ఎన్నారై రమణయ్య, మొగిలి కాల్వ శివ ,ఎంపీ రావు రాజా పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక మండలంలోని పల్లవోలు గ్రామ పంచాయతీ గడీ నందు రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గడినందుగల ప్రథమ చికిత్స వైద్యులు ముని రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ సుస్మిత డాక్టర్ రఘునాథ్ వైద్య శిబిరంలో వైద్యం అందించి తగు సూచనల మేరకు మెడిసిన్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి దాదాపు చుట్టుపక్కల గ్రామాల నుండి 200 మంది పైగా ఉచిత వైద్య శిబిరానికి చేరుకున్నట్లు డాక్టర్ ముని రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మైనార్టీ సీనియర్ నాయకులు జుబేర్ అహ్మద్ ఇస్తియాక్ అహ్మద్ జునేద్ అహ్మద్ వాలంటీర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను వేగవంతం చేయండి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం కింద జిల్లాలో రీసర్వే చేపట్టిన గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పియస్ ఆదేశించారు. గురువారం విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుండి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం, రీసర్వే, గ్రౌండ్ ట్రూతింగ్, తదితర అంశాలపై కలెక్టర్ లు, జేసిలతో సిసిఎల్ఏ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ గిరీష్ పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఆర్ఓ సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి జయారాజ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాల తనిఖీ, గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్, సెక్షన్ 13 నోటిఫికేషన్, ఫైనల్ ఆర్ ఓఆర్, భూ హక్కు పత్రం ఈకేవైసీ, సెక్షన్ 9(2) నోటీస్, డ్రోన్ ఫ్లయింగ్, 9(2)/10(2) నోటీస్ సర్వేడ్, 9(2)/10(2) ఆఫీస్ డిస్పోజల్ మొబైల్ మెజిస్ట్రేట్ తదితర ప్రక్రియలను వేగవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే రెవెన్యూ, సర్వే సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని సూచించారు. అవసరమైతే బృందాల సంఖ్యను పెంచి, లక్ష్యాల మేరకు సర్వేను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన గడువులోగా గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను పూర్తి స్థాయిలో చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్ తరువాత వెబ్లైజేషన్, విలేజ్ సర్వేయర్, విఆర్ఓ లాగిన్ లో డేటా ఎంట్రీ సకాలంలో చేయాలన్నారు. హద్దురాలు నాటే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఫీల్డ్ ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ పనులను పూర్తి చేయాలన్నారు.

వేరుశనగ పంట పరిశీలన

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లె మండలంలోని నారాయణ రెడ్డి పల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన వేరుశనగ పంటను గురువారం వ్యవసాయ శాఖ ఏడి శ్రీలత పరిశీలించారు. ఈ ఏడాది వేరుశెనగ పంట దిగుబడి ఆశాజనకంగా ఉందన్నారు. పంట సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు తప్పక చేయించుకోవా లన్నారు.. ఎవరైనా పంట నమోదు చేసుకోని రైతులు ఉంటే త్వరగా పంట నమోదు చేసుకోవా లన్నారు. పంట నమోదు చేసుకుంటే పంట నష్టం వాటిల్లిన రైతులకు పంట నష్టపరిహారం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామాంజులు రెడ్డి, వీఆర్వో ఈశ్వరయ్య , అంకిత రెడ్డి, నవీన్ ,సందీప్ కుమార్ రెడ్డి, పాల్గొన్నారు.

నారాయణ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా మరియు కడప జిల్లాల నారాయణ విద్యాసంస్థలు సంయుక్తంగా నిర్వహించిన మోడల్ యునైటెడ్ నేషన్స్ ప్రోగ్రాంలో రాయచోటి నారాయణ పాఠశాలకు చెందిన విద్యార్థులు డి. విజ్ఞశ్రీ, జి నేహా, ఎస్ ఆశిన్ రేష్మాలు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి ప్రోగ్రాంకు ఎంపికయ్యారు. ఏజీఎం చెన్నకేశవరాజు మాట్లాడుతూ విద్యార్థులలో ప్రపంచంలోని వివిధ దేశాలు, వారి సాంప్రదాయాలు, కట్టుబాట్లను గురించి అవగాహన పరచడమే ఈ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

స్ట్రాంగ్ రూములను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర- మదనపల్లి రురల్: నెలలో జరగబోయే శాసనమండలి ఎన్నికల సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్నటువంటి పోలింగ్ బూతులను మరియు స్ట్రాంగ్ రూములను మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కేశప్ప, మదనపల్లి టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ మురళీకృష్ణ, తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ శివాంజనే యులు, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎస్సైలు జి చంద్రమోహన్, హరిహర ప్రసాద్ , ఎన్నికల విధి నిర్వహణ సిబ్బంది కొందరు పోలింగ్ కేంద్రాలలో బారికేడ్లు మరియు స్ట్రాంగ్ రూములను పరిశీలించి ఎన్నికల నిర్వహణ సిబ్బందికి డిఎస్పీ పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఇప్పటికే హైపర్ సెన్సిటివ్ .సెన్సిటివ్ సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని నేర చరిత్ర కలిగినటువంటి పాత నేరస్తులను కూడా బైండ్ ఓవర్ చేసామని ఎన్నికల సందర్భంగా ఎవరైనా ఇబ్బందులు కలిగించిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎన్నికల నియమావళిని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరగాలని అధికారులకు ఆయన సూచించారు.

ఆక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర-గాలివీడు: ప్రభుత్వ భూమిలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ నిర్మాణాన్ని తహసీల్దార్ దైవాదీనం తన సిబ్బందితో కలసి అడ్డుకున్నారు.గురువారం గాలివీడు మండలం గోరాన్ చెరువు గ్రామ పరిధిలోని స్థానిక ఉర్దూ పాఠశాల వద్ద సర్వే నంబర్ 945(1) ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాన్ని అడ్డుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అక్కడ ఏర్పాటు చేసిన తహసీల్దార్ వారి చ్ఛరిక బోర్డులను బేఖాతరు చేస్తూ పిల్లర్ల ఏర్పాటు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ స్థానికులు ఇచ్చిన పిర్యాదుతో ఆక్రమణను అడ్డుకున్నట్లు తెలిపారు.అనంతరం సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి కాకుండా హద్దులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో విఆర్వో రవీంద్రారెడ్డి,సర్వేయర్ రవికుమార్, విఆర్ఏ లు కుమార్,అలీ,తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడిగా పీలేరు సర్పంచ్

విశాలాంధ్ర-పీలేరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పీలేరు సర్పంచ్ హబీబ్ భాష పంచాయతీరాజ్ శాఖ జిల్లా అధ్యక్షుడిగా నియామకం అయ్యారు. యువకుడు, మేజర్ పీలేరు పంచాయతీ సర్పంచ్,సేవా తత్పరుడైన హబీబ్ భాషా కు పంచాయ తీరాజ్ శాఖ జిల్లా అధ్యక్షుడిగా నియామకం పట్ల పీలేరు కు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ నేతలు, నాయకులు,ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, వైయస్సార్ మహిళ కార్యకర్తలుఆయనకు పుష్పగుచ్ఛ%శీ% ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా హబీబ్ బాషా మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా తాము పీలేరు సర్పంచ్ గా అనేక సేవా కార్యక్రమా లలో చురుగ్గా పాల్గొంటున్నామని ప్రతి సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరిం చేందుకు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అధిష్టానం గుర్తించి పంచాయతీరాజ్ శాఖ జిల్లా అధ్యక్షుడిగా నియమించడం పట్ల సంతోషాన్ని వెలిబుచ్చామని తెలిపారు.

సారా విక్రేతలు అరెస్ట్

విశాలాంధ్ర- మదనపల్లి : కర్ణాటక మద్యం నాటుసార విక్రయిస్తున్న ఐదు మందిని మదనపల్లి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీసులు గురువారం అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి మదనపల్లి సెబ్ సీఐ శ్రీహరి రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి నియోజకవర్గం రామసముద్రం మండలంలోని కర్ణాటక సరిహద్దు ఎస్ఈబి చెక్ పోస్టు వద్ద రామసముద్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పదివేల విలువైన ఒక కేసు కర్ణాటక మద్యం తీసుకుని వస్తుండగా చెక్పోస్ట్ పోలీసులు అదుపులోకి తీసుకొని నీతిలని మదనపల్లి ఎస్ఈబీ పోలీస్ స్టేషన్కు అప్పగించారన్నారు. విచారణ అనంతరం ఆ ఇద్దరిపై అక్రమ మద్యం తరలింపు కేసు నమోదు చేసి అరెస్టు చేశామని తెలిపారు. మరో కేసులో మదనపల్లి మండలం, సిటిఎంలో మురళి అనే 50 వ్యక్తి అక్రమంగా 10 లీటర్ల నాటసార ఇంట్లో ఉంచుకొని స్థానికులకు విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకొని అరెస్టు చేశామని చెప్పారు. అలాగే బి కొత్తకోట మండలానికి చెందిన ఇద్దరు కర్ణాటక మద్యం అక్రమంగా విక్రయిస్తుండగా బార్డర్ మొబైల్ పెట్రోలింగ్ పార్టీ ఎస్ఐ రాజశేఖర్ నిందితుల న్ని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి మద్యం సీజ్ చేసినట్టు తెలిపారు.

సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు: ఎంపిడిఓ
52 మంది సచివాలయం సిబ్బందికి షోకాజ్ నోటీసులు

విశాలాంధ్ర-గాలివీడు: విధినిర్వహణలో సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని షోకాజ్ నోటీసులు అందుకున్న సచివాలయ సిబ్బందిని ఉద్దేశించి ఎంపిడిఓ శేఖర్ నాయక్ హెచ్చరించారు.గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సమయపాలన పాటించని సచివాలయం సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గాలివీడు మండలంలోని 16 గ్రామ సచివాలయాల పరిధిలో దాదాపు 15 గ్రామ సచివాలయాల్లో కొందరు సిబ్బంది సమయపాలన పాటించలేదన్న కారణంతో 52 మందికి ఫిబ్రవరి 3 వతేదీన షోకాజ్ నోటీసులు అందజేశామన్నారు.అయితే వీరిలో 16 మంది మినహా మిగతా సిబ్బంది కనీసం సంజాయిషీ కూడా ఇవ్వకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు.దీంతో ఆగ్రహించిన ఎంపిడిఓ తిరిగి ఫిబ్రవరి 23వ తేదీ గురువారం మిగిలిన 36 మందికి రెండవ మారు షోకాజ్ నోటీసులు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నోటీసులు అందుకున్న సిబ్బంది సరైన కారణాలతో శుక్రవారం లోపు సంజాయిషీ ఇవ్వనియెడల ఫిబ్రవరి నెల జీతం నిలుపుదలతో పాటు క్రమశిక్షణ చర్యలు కొరకు జిల్లా అధికారులకు నివేదికలు పంపుతామన్నారు.

తన మాటలను వక్రీకరించారు : బత్యాల

విశాలాంధ్ర-రాజంపేట : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని విస్మరించి జగన్ రాజ్యాంగం రాష్ట్రంలో నడుస్తోం దని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భత్యాల చెంగల రాయుడు పేర్కొన్నారు. గురువారం మన్నూరులో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బత్యాల మాట్లాడుతూ పోలీసులపై తాను విమర్శలు చేసి కోర్టులను తప్పుదారి పట్టిస్తున్నట్టు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణ తనపై తప్పుడు ఆరోపణలు చేసి వీడియో ప్రచారం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రచారం చేయాల్సింది వివేకానంద రెడ్డి హత్య కేసులో గొడ్డలి వేటును గుండెపోటుగా చిత్రీకరించడం, బాధితులపైనే కేసులు బనాయించి బాధ్యులను చేయడం వంటి వాటిని ప్రచారం చేయాలని సజ్జల రామకృష్ణకు హితబోధ చేశారు. రాష్ట్రంలో పోలీసులు 95 శాతం నిజాయితీగా ఉన్నారని తెలిపారు. మిగిలిన వారు రాష్ట్ర ప్రభుత్వానికి గులాములుగా వ్యవహరిస్తూ అధికార పార్టీ నేతలకు సహకరి స్తున్నారని అన్నారు. జగన్ ప్రభుత్వం లో అధోగతి పాలైన రాష్ట్ర స్థితిగతులను మార్చడానికి ప్రజల కోసం ఈ వయసులో చంద్రబాబు నాయుడు పర్యటనలు చేస్తే సహించలేక అడుగడుగునా పోలీసు బలగాలతో అడ్డుపడుతున్నారని అన్నారు. లోకేష్ బాబు చేస్తున్న యువగళం పాదయాత్రకు వస్తున్న విశేష స్పందన చూసి జగన్ రెడ్డికి దిక్కుతోచక ఇలా వ్యవహరిస్తున్నారని అన్నారు. కేసులకు, రిమాండ్లకు భయపడేది లేదని.. రానున్నది టిడిపి ప్రభుత్వమేనని 24 శాతం వడ్డీతో కలిపి తిరిగి చెల్లిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ సుధాకర్, పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, మండల అధ్యక్షులు సుబ్బ నరసయ్య నాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, సంజీవరావు, మైనారిటీ నాయకులు అబూబకర్ పాల్గొన్నారు.

యువతీ ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లి: కుటుంబ కలహాలతో ఓ యువతీ వారం రోజుల వ్యవధిలోనే మూడుసార్లు విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గురువారం చేతుల కోసుకొని విషయం తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడి మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చేరింది. ఘటనపై పోలీసుల కథల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని కోలవెల్లి పంచాయతీ బాబు కాలనీకి చెందిన ప్రశాంత్ భార్య నందిని 27 కుటుంబ సభ్యులతో గొడవపడి గురువారం విషయం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి స్థానిక జిల్లా ఆసుపత్రిలో చేరింది. రెండు రోజుల క్రితం నందిని విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ విషయం పాఠకులకు తెలిసిందే. అంతకుమునపు వారం రోజుల క్రితం నందిని కుటుంబీకులతో గొడవపడి విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి పోలీస్ స్టేషన్ వద్ద అపమార్గ స్థితికి చేరుకుంది. అప్పటినుంచి వరుసగా మూడుసార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులతో గొడవలే ఇందుకు కారణమని పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

25 న పోలేరమ్మ జాతర

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రంలోని పూసల పేట, శెట్టివారిపల్లెలో వెలసిన శ్రీ పోలేరమ్మ తల్లి జాతర 25,26 వతేదీ శని,ఆదివారాలలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల కోర్కెలు తీరుస్తూ కొంగు బంగారంగా వెలసిన శ్రీ పోలేరమ్మ జాతర సందర్భంగా శనివారం నాడు రాత్రి చెక్కభజనలు, చాందినీ బండ్లతో గ్రామోత్సవం కార్యక్రమం నిర్వహించబడునన్నారు. ఆదివారం మహిళలు బోనాల రూపంలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు. కావున భక్తాదులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎమ్మెల్యే మేడా

విశాలాంధ్ర-రాజంపేట : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్లాలని, తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని శాసనసభ్యులు మేడా వెంకట మల్లిఖార్జున రెడ్డి అన్నారు. గురువారం మునక్కాయ పల్లె రోడ్డు లో గల ఎస్.వి.ఆర్ కన్వెన్షన్ హాలులో ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు మేడా వెంకట మల్లిఖార్జున రెడ్డి, ఉమ్మడి జిల్లాల జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఆకేపాటి మురళి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు తమకు కేటాయించిన కుటుంబాల వద్ద ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇష్టపడి పనిచేసి జగన్మోహన్ రెడ్డి పది కాలాలపాటు ముఖ్యమంత్రిగా కొనసాగేలా కృషి చేయాలని సూచిం చారు. సంక్షేమ పథకాలను మెరుగుపరిచేందుకు 8 2 9 6 0 8 2 9 6 0 నెంబర్కు మిస్డ్ కాల్ చేస్తే ఐదు నిమిషాలలో ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఫోన్ సంభాషణ ద్వారా జవాబు లభిస్తుందని.. ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేయవలసినదిగా తెలిపారు. అనంతరం కొత్తగా నియమితులైన సచివాలయ కన్వీనర్ల ఇన్చార్జి మందరం గంగిరెడ్డి కి గృహ సారథుల కిట్టును అందజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి, వైసిపి నాయకులు యోగేశ్వర్ రెడ్డి, హాస్పిటల్ డైరెక్టర్ హస్తవరం హస్తవరం ఉమామహేశ్వర్ రెడ్డి, ఊటుకూరు ఎంపీటీసీ నాగ చంద్రశేఖర్ రెడ్డి, పాలేటి నాగార్జున, సర్పంచ్ ఈశ్వరయ్య, రమణమ్మ, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ఉద్యమ నేతల గెలుపే సీపీఐ లక్ష్యం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మార్చి 13న జరిగే పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉద్యమమే ఊపిరిగా అధ్యాపక ఉపాధ్యా య సంక్షేమమే పరమావధిగా పరితపించే ఉద్యమ నేత కత్తి నరసింహారెడ్డి కి, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో డాక్టర్ పోతుల నాగరాజు లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ ఓబులవారిపల్లి మండలంలో సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు శివరామకృష్ణ దేవర, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ కళాశాలలో, గ్రామ సచివాలయాలలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కరపత్రాలు అందజేసి విస్తృత ప్రచారం చేపట్టారు ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఉద్యమ నేతలను గెలిపించుకొని శాసనమండలిలో తమ వాణిని వినిపిద్దామని పిలుపునిచ్చారు. అంకిత భావంతో చిత్తశుద్ధితో అధ్యాపక, ఉపాధ్యాయుల సమస్యల పట్ల సంపూర్ణ అవగాహ న కలిగిన కత్తి నరసింహారెడ్డి ని,మేధావులు బలపరుస్తున్న సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ పోతుల నాగరాజులను గెలిపించుకుందామన్నారు.

రక్తహీనత రహిత రాష్ట్ర సాధనే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర -రామసముద్రం: రక్తహీనత రహిత రాష్ట్ర సాధనే లక్ష్యమని రివైసిడ్ చైల్డ్ హెల్త్ స్టేట్ నోడల్ అధికారి డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. అనిమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం రామసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన మదనపల్లె డివిజన్ డిప్యూటీ డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ లక్ష్మీ,హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ లతో కలసి తనిఖీ చేశారు గర్భవతులకు ఆరోగ్య కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను పరిశీలించారు గర్భవతుల కు ఏ. ఎన్. ఎమ్ లు నిర్వహించిన హిమోగ్లోబిన్ పరీక్షల ను క్రాస్ చేశారు హిమోగ్లోబిన్ యొక్క నాణ్యతను చూశారు.ఆరోగ్య సిబ్బంది చేసే హెచ్.బి.పరీక్షల ను పర్యవేక్షణ చేశారు. ప్రతీ గర్భవతి రక్తహీనత కు గురికాకుండా ఉండేం దుకు క్రమం తప్పకుండా హెచ్.బి.పరీక్షలు చేయించుకుని ఐరెన్ సంవృద్ధి గా గల ఆహారం తీసుకోవాలన్నారు. అనంతరం గర్భవతుల తో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. అనంతరం ఆస్పత్రి దస్త్రాలు పరిశీలించారు. కాన్పుల గది,వార్డులు, ఓ.పి.గదులు, పారిశుద్యం, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ లీల,సి.హెచ్.ఓ.రమాదేవి ఆరోగ్య విస్తరణ అధికారులు హరనాథ్ ,రమణ,పర్యవేక్షకులు శ్యాం సుందర్ ,స్టాఫ్ నర్సులు,పాల్గొన్నారు.

డిహెచ్ పిఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అన్నమయ్య జిల్లా ఏర్పడిన నేపథ్యంలో జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో 3 మార్చి 2023న శుక్రవారం జరిగే మొట్టమొదటి డిహెచ్ పిఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని డిహెచ్ పిఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మండెం సుధీర్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం సిపిఐ పార్టీ కార్యాలయంలో డిహెచ్ పిఎస్ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను సుధీర్ కుమార్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, డిహెచ్ పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు మోడీ శివయ్య, తలారి కన్నయ్య, పల్లెపు గంగయ్య తదితరులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో 2006లో డిహెచ్ పిఎస్ ఎర్పడిన నాటి నుండి నేటి వరకు దళిత, గిరిజన,బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలబడి అనేక ఉద్యమాలు చేపట్టామన్నారు.దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు ఘోర వైఫల్యం చెందాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. సమన్వయంతో డిహెచ్ పిస్ హక్కులు సాధించుకుందామని పిలుపునిచ్చారు.మహసభలో నూతన న్యాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు.నియోజకవర్గంనుండి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయాలి

టీడీపీ జాతీయ నేత నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: కంభం వారి పల్లి నారా లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజక వర్గ ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి టీడీపీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కెవిపల్లి లో కిషోర్ కుమార్ రెడ్డి కేవీ పల్లికి చేరు కోవడంతో రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ కార్య నిర్వాహక కార్యదర్శి కుప్పం రవిచంద్రా రెడ్డి ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు.నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా కుప్పం టూ ఇచ్ఛాపురం నాలుగు వేల కిలోమీటర్లు, నాలుగు వందల రోజులు ప్రతిష్టాత్మక పాదయాత్రకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అనుబంధ సంఘాలు టీడీపీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.కంభం వారిపల్లి మండలంలో గ్రామాల వారిగా టీడీపీ నాయకులతో సమీక్షా సమావేశం జరిపారు. మొదటి రోజు నియోజకవర్గ స్థాయిలో పీలేరు చిత్తూరు రోడ్డు మార్గం ఐటీఐ దగ్గర భారీగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు చేరుకొని ఘన స్వాగతం పలకాలని కోరారు. కులమతాలకు అతీతంగా అన్ని రంగాల ప్రజల సమస్యలు, అందరితో మమేకమై ప్రస్తావించడం, సమస్యలు తెలుసుకోవడం వైసిపి ప్రభుత్వం పెంచిన ధరలు, ప్రజలు పడుతున్న ఇబ్బందులు నిరుద్యోగులు, యువత భవిష్యత్తుపై ప్రసంగం ఉంటుందని అన్నారు. పీలేరు నియోజకవర్గంలో మూడు రోజుల పాటు జరిగే నారా లోకేష్ పాదయాత్రకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తమ వంతు కృషి చేయాలని అన్నారు.తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచెర్ల శ్రీకాంత్ ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని,శాసన మండలి రద్దు చేసిన జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ ఓటు అడిగే అర్హత కోల్పోయారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు గీతమ్మ, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ కార్య నిర్వాహక కార్యదర్శి కుప్పం రవి చంద్రా రెడ్డి.పీలేరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మహేంద్ర రెడ్డి, ఆర్ రెడ్డెప్పరెడ్డి,వెంకట రమణ నాయుడు,పీలేరు నియోజకవర్గ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి అవినాష్ రెడ్డి,బాబు నాయుడు, పీలేరు నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు అగస్త్రేశ్వర, కలికిరి మండలం ఎస్ టి సెల్ అధ్యక్షులు వర్మ,పీలేరు నియోజకవర్గ బిసి సెల్ఉపాధ్యక్షులు భాస్కర, యల్లయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

పేద క్షయ రోగులను దత్తత తీసుకోవాలి

- టీ బి యూనిట్ అధికారిని డాక్టర్ సృజన

విశాలాంధ్ర-నందలూరు : పేద క్షయ రోగులను దత్తత తీసుకోవాలని నందలూరు టీ బి యూనిట్ అధికారిణి డాక్టర్ సృజన కోరారు. ఈ సంద ర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి టీ బి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా చికిత్సలో ఉన్న క్షయ రోగులకు నెల నెల వారికి కావలసిన పౌష్టిక ఆహారం అందించ డానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి క్షయ రోగులను దత్తత తీసుకోవాలని అన్నారు. నందలూరు టీ బి యూనిట్ పరిధిలోని నందలూరు, రాజంపేట మరియు పెనగలూరు మండలాల పరిధిలో ప్రస్తుతం చికిత్సలో ఉన్న 150 మంది రోగులకుగాను 18 మందిని మాత్రమే దత్తత తీసుకోవడం జరిగిందని, ఇంకా చాలా మంది పేద క్షయ రోగులకు ప్రభుత్వం ఉచిత మందులు మరియు నెలకు 500 రూపాయలు సహాయం అందిస్తున్నామని, ప్రస్తుతం నెలకు సరిపడా పౌష్టిక ఆహారం దాతలు సహకరిస్తే రోగులకు మెరుగైన వైద్యంతో పాటు త్వరగా కోలుకోవడానికి సహకరించిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో నందలూరు మండల వైద్యాధికారి డాక్టర్ చంద్ర శేఖర్‌రెడ్డి, ఉమ్మడి కడప జిల్లా క్షయ చికిత్స సమన్వయకర్త నాగేంద్ర, నందలూరు టీ బి యూనిట్ సూపర్వైజర్ జయ ప్రకాష్, నందలూరు ఎం ల్ హెచ్ పి ఆరిఫ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన తహాశీల్దార్, ఎస్ఐ

విశాలాంధ్ర - సుండుపల్లి : మార్చి 13 తేదీన జరిగే ఉపాధ్యాయ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ కేంద్రాలను సుండుపల్లి తాసిల్దార్ ఎస్సై రామకృష్ణ తనిఖీ చేశారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగనున్న పోలింగ్ కేంద్రాలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గదులను పరిశీలించడంతో పాటు ఎన్నికలపై తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పోలీస్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ

విశాలాంధ్ర-చిన్నమండెం: మండల కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీఓ రంగస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు, సలహాలను అందజేశారు. ఎన్నికల సిబ్బందికి తగు జాగ్రత్తలను అందజేశారు. ఓటర్లకు తగు ఏర్పాట్లను చేయాలని సూచించారు. ఈయన వెంట ఇంచార్జి తహసీల్దార్ అజర్‌ఆలీఖాన్, ఎంపీడీఓ దివ్య, రూరల్ సీఐ లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

నేడు గృహసారథులు, వాలంటీర్లకు సమావేశం

విశాలాంధ్ర-చిన్నమండెం : మండల కేంద్రంలోని ఏఆర్ కళ్యాణ మండపంలో శుక్రవారం గృహసారథులు, వాలంటీర్లకు, వైఎస్ఆర్సీపీ నాయకులకు సమావేశం జరుగునని జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10.30 గంటలకు జరుగు ఈ సమావేశానికి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు చెప్పారు. కావున ఈ సమావేశానికి గృహ సారథులు, వాలంటీర్లు, వైఎస్ఆర్సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

యువగళం టీం వాలంటీర్ల తల్లిదండ్రులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: నారా లోకేష్ పాదయాత్రలో మొదటి నుండి వెన్నంటే ఉండి పాదయాత్రలో పాల్గొన్న యువ గళం టీం వాలంటీర్ల తల్లిదండ్రులకు ఇంటి పెద్ద కొడుకుగా చీర పంచే షర్టు నారా లోకేష్ అందజేసినట్లు టిఎన్ఎస్ఎఫ్ కార్య నిర్వాహక కార్యదర్శి సాయి కుమార్ గౌడ్ తెలిపారు .25వ రోజు గురువారం శ్రీకాళహస్తిలో పాదయాత్ర సందర్భంగా దుస్తులు అందజేశారు. లోకేష్ చేతుల మీదుగా ఇవ్వగలం వాలంటీర్స్ అందరి తల్లిదండ్రులకు బట్టలు పెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. పాదయాత్ర పూర్తయ్యేంతవరకు లోకేష్ అన్న వెంటే నడుస్తామని తెలిపారు. పాదయాత్ర విశేష స్పందన చూసి వైసిపి నాయకులు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. అశేష జన వాహిని మధ్య ప్రజా సమస్యలు తెలుసుకుంటూ అధికార పార్టీ నాయకుల ఆగడాలను పాదయాత్రలో ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు .పోలీసులచే ఎన్ని అడ్డంకులు సృష్టించిన యాత్ర ఆగదని తెలిపారు.

మాజీ సర్పంచ్ బయారెడ్డి మృతిపట్ల మాజీ ఎమ్మెల్యే సంతాపం

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని సుద్దమల గ్రామం బయారెడ్డిగారిపల్లె కు చెందిన మాజీ సర్పంచ్ గడికోట బయారెడ్డి అనా రోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు మోహన్ రెడ్డి బయారెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అతని మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగాంజులు రెడ్డి,కమలహాసన్ రెడ్డి లను అన్నమయ్య జిల్లా ఎమ్మెల్యే, అన్నమయ్య జిల్లా వైసీపీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. వారితో వైస్సార్సీపీ నాయకులు మాజీ ఎంపీపీ జనార్దన్ రెడ్డి,మద్రెడ్డి ఈశ్వర్ రెడ్డి,రాజా రెడ్డి, మద్రెడ్డి భాస్కర్ రెడ్డి,గోపాల్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి,చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల శుభకార్యాలు, పెద్దల జయంతి, వర్ధంతిల వేదిక వివేకానంద సేవాశ్రమం

విశాలాంధ్ర-కాశినాయన : పిల్లల పుట్టినరోజులు, పెళ్లిరోజులు జరుపుకోవడం ఇప్పుడు అలవాటుగా మారిపోయింది. కుటుంబసభ్యులను స్మరించుకుంటు కార్యక్రమాలను ఏర్పాటుచేసుకోడం కూడా జరుగుతోంది. వీటికోసం అందరూ తమతమ బంధువులు, ఆత్మీయులను ఆహ్వానించి ఎవరి స్తోమతకు తగినట్లు వారు విందుభోజనాలు ఏర్పాటు చేయడం చూస్తూనే ఉన్నాం.. అయితే.. ఈ కార్యక్రమాల సందర్భంగా వృద్ధాశ్రమాలు, అనాధాశ్రమాలలో అన్నదానాలు కొందరు ఏర్పాటుచేస్తున్నారు. చాలా సంతోషం. ఇలాంటి కార్యక్రమాలు మన వివేకానంద సేవాశ్రమంలో కూడా జరుగుతున్నాయి. ఎందుకంటే.. ఆశ్రమంలో ఒక్కపూట భోజనం కోసం మీరు కొంతమొత్తాన్ని ఖర్చుచేస్తారు. కానీ, ఆ సందర్భంగా ఆ ఆహారాన్ని స్వీకరించే వృద్దులు మీలో తమ కుటుంబసభ్యులను చూసుకొని మురిసిపోతారు. మీతో గడిపినంతసేపు ఆనందాన్ని అనుభవిస్తారు. ముద్ద నోటిలో పెట్టుకునేటప్పుడు మిమ్ములను ఆశీర్వదిస్తారు. ఆ అనుభూతులు రెండుమూడు రోజులపాటు వీరికి ఆనందాన్ని కలిగిస్తాయి.. మిమ్ములను గుర్తుచేసికుంటేనే వుంటారు.. మీరు స్వయంగా రాలేని పక్షంలో మేము మీ వివరాలు వృద్ధులతో పంచుకుంటాము కాబట్టి వారు మిమ్ములను ఆశీర్వదించడం జరుగుతుంది. మీ కుటుంబంలోని వేడుకలకు మన వివేకానంద సేవాశ్రమం వేదిక కావడం మేము చేసుకున్న అదృష్టం గా భావిస్తాము. మీరు ఇచ్చే ప్రతిరుపాయి కూడా ఆశ్రమ అభివృద్ధికి, నిర్వహణకు ఉపయోగించడం జరుగుతుంది. భవిష్యత్తు లో మరింతమందికి ఆశ్రమంలో ఆశ్రయం కల్పించాలన్నదే మన లక్ష్యం.. ఆశ్రయం ఇవ్వడం ఆనందంగా ఉంచడం ఆధ్యాత్మిక చింతన పెంచడం ఇవే మనం ఆచరించేది.. మీ దృష్టిలో ఉన్న నిరాశ్రయులను ఇక్కడ చేర్పవచ్చు.. పరిశీలించి ఖచ్చితంగా ఆశ్రయం ఇస్తున్నారు.

పరిశీలించిన ఆక్రమిత ప్రభుత్వ బంజర భూముల్లో బోర్డు ఎందుకు పెట్టలేదు: సీపీఐ

విశాలాంధ్ర-చిట్వేలి : వ్యవసాయ అన్నమయ్య జిల్లా, చిట్వేల్ మండలం, నగిరిపాడు గ్రామ పంచాయతీ పరిధిలో కుమ్మరపల్లి గ్రామం పక్కన సర్వే నెంబర్ 1266లో 10 ఎకరాలు ఉన్న ప్రభుత్వ బంజర భూములను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేయంయు మండల కార్యదర్శి సామ గంగయ్య ఆధ్వర్యంలో బికేయంయు జిల్లా అధ్యక్షులు, రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి కేశం ప్రసాద్, రైల్వే కోడూరు మండల ట్రెజరర్ వివిఎస్ హరి కృష్ణ ప్రసాద్ పరిశీలిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్వేల్ మండలంలో రాజకీయ నాయకులు, పెత్తందారులు, భూ బకాసురులై ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీలకు చెందవలసిన వందలాదిఎకరాలు ప్రభుత్వ బంజర భూములను ఆక్రమించి అనుభవస్తుంటే రెవెన్యూ అధికారులు మాత్రం నిరుపేదల కడుపు కొట్టి పెత్తందారులు ఇచ్చిన ముడుపులు తీసుకొని గుడ్లు అప్పగించుకొని చూస్తూ ఉండడం రెవెన్యూ యంత్రాంగానికే సిగ్గుచేటని ఆయన రెవెన్యూ అధికారులపై మండిపడ్డారు. అందులో భాగంగానే నగిరిపాడు గ్రామపంచాయతీ పరిధిలో కుమ్మరపల్లి గ్రామం పక్కనే ప్రభుత్వ భూమి సర్వే నెంబరు 1266 లో దాదాపు పది ఎకరాలతో పాటు స్కూలు స్థలాన్ని కూడా అగ్రవర్ణాల వారికి చెందిన బడా నాయకులు రాజకీయ అండదండలతో ఆక్రమిం చి మామిడి చెట్లు నాటారు. దానిపైన అనేక దఫాలుగా అర్జీ రూపంలో అబ్జెక్షన్ పెడితే, రెవెన్యూ తాసిల్దార్ పరిశీలించి ప్రభుత్వం భూమిని తేలిన, భూ అక్రమదారిపై కేసులు ఎందుకు పెట్టలేదు, ఆ భూముల్లో ఇది ప్రభుత్వ భూమి అని బోర్డు ఎందుకు పెట్టలేదని దీనిలో అంతర్గతం ఏమిటని రెవెన్యూ తహశీల్దార్ మురళీకృష్ణని వారు సూటిగా ప్రశ్నించారు. తక్షణమే పైన తెలిపిన సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూముల్లో నాటిన మామిడి చెట్లను తొలగించి, ప్రభుత్వం బోర్డు పెట్టకపోతే మార్చి 5వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట సామూహిక నిరాహార దీక్షలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులచే తయారీ

విశాలాంధ్ర-పీలేరు: జెఎన్‌టియు ఏ కలికిరి కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కళాశాలకు కావలసిన ఫర్నిచర్ తయారు చేశారు. కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వర్కర్ షాప్ నందు అక్కడ ఉన్న యాంత్ర సామాగ్రిని ఉపయోగించి కళాశాలకు కావలసిన ఫర్నిచర్ తయారు చేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల లోని ప్రయోగశాలలకు మరియు డ్రాయింగ్ హాల్ లో విద్యార్థులకు కావలసిన 60 కుర్చీ లని తయారు చేసి ప్రిన్సిపల్ ఎస్ వి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రయోగశాలలకు అందజేశారు. ఈ సందర్భంగా మెకానికల్ విభాగ అధిపతి డాక్టర్ వి నాగప్రసాద్ నాయుడు నాన్ టీచింగ్ సిబ్బందిని ఫర్నిచర్ తయారీకి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రిన్సిపల్ ఎస్వీ సత్యనారాయణ మెకానికల్ స్టాఫ్ ను అభినందిస్తూ అలాగే ఇతర విభాగ అధిపతులను కూడా కళాశాలలకు కావలసిన సామాగ్రి మరియు సాఫ్ట్వేర్ ను పెంపొందించి కళాశాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమం నందు వైస్ ప్రిన్సిపల్ సి సుభాష్, ఎలక్ట్రికల్ విభాగ అధిపతి డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, సిఎస్సి విభాగ అధిపతి. డాక్టర్ నజీరా, సివిల్ విభాగాధిపతి డాక్టర్ నీరజ, హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ సరిత ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ అవర్ణ లైబ్రరీ ఇంచార్జీ జఫ్రూర్నిస్, మ్యాథమెటికల్ ప్రొఫెసర్ డాక్టర్ చంగల్ రాజు, మెకానికల్ టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుని కోల్పోయినట్లుంది

యర్రపరెడ్డి అజయ్ రెడ్డి

డ్రైవర్ ఆకస్మిక మృతి తీరని లోటు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి రాజంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపరెడ్డి అజయ్‌రెడ్డి, విజయ సాగర్ రెడ్డి (మదన్ రెడ్డి)లు పేర్కొన్నారు. మండల కేంద్రానికి సమీపంలోని ఈడిగ పల్లిలో నివసిస్తున్న కారు డ్రైవర్ 'ఏరికల శ్రీను' హఠాన్మరణం చెందారు. గత కొన్ని సంవత్సరాలుగా తమకు నమ్మిన వ్యక్తిగా ఉన్నాడని అటువంటి శీను మృతి చెందడం దిగ్భ్రాంతి కలిగిందని ఆయన తెలియజేశారు. మా కుటుంబానికి ఎంతో నమ్మకంగా ఉంటూ, ఎంతో జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ ఉన్న మా శ్రీను మన మధ్య లేదు అనే విషయం తెలిసినప్పటి జీర్ణించలేకపోతున్నామని ఎర్రపురెడ్డి రెడ్డి అజయ్‌రెడ్డి వారి తల్లి. మాజీ జెడ్పిటిసి యర్రపురెడ్డి జయమ్మ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు ఉసిరికాయల సిద్ధార్థ గౌడ్‌తో పాటు పలువురు ఎర్రపు రెడ్డి అభిమానులు నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. చిన్న వయసులోనే మృతి చెందడంతో వారి స్వగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

నేడు గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు శిక్షణ

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో నేడు ఉదయం 9 గంటలకు గ్రామ సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుందని రామాపురం మండల వైసిపి కన్వీనర్ గడికోట జనార్దన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు గడికోట శ్రీకాంత్ రెడ్డి ఐ ప్యాక్ టీం పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు .ఈ కార్యక్రమానికి మండలంలోని మండల వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీ లు,సర్పంచ్ లు,మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయ బూత్ కన్వీనర్ లు,గృహ సారథులు గ్రామ వాలంటీర్లు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

రక్తహీనత రహిత రాష్ట్ర సాధన లక్ష్యం

విశాలాంధ్ర-పీలేరు: రక్తహీనత రహిత రాష్ట్ర సాధనే లక్ష్యమని రివైసేడ్ చైల్డ్ హెల్త్ స్టేట్ నోడల్ అధికారి డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు. అనిమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మండలం లోని కలికిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ తో కలసి సందర్శించడం జరిగింది. ఈసందర్భంగా గర్భవతులకు ఆరోగ్య కేంద్రాల ద్వారా అందుచున్న సేవలను తనిఖీ చేశారు. గర్భవతుల కు ఏ. ఎన్. ఎమ్ లు నిర్వహించిన హిమోగ్లోబిన్ పరీక్షలను క్రాస్ చేశారు. హిమోగ్లోబిన్ పేరిసేంతజ్ ను సమీక్ష చేశారు. ఆరోగ్య సిబ్బంది చేసే హెచ్.బి.పరీక్షల ను పర్యవేక్షణ చేశారు. ప్రతీ గర్భవతి రక్తహీనత కు గురికాకుండా ఉండేందుకు క్రమం తప్పకుండా హెచ్.బి.పరీక్షలు చేయించుకుని ఐరెన్ సంవృద్ధి గా గల ఆహారం తీసుకోవాలి అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పంపిణీ చేసే డాక్టర్ వై.ఎస్.ఆర్.సంపూర్ణ పోషన్ తో పాటుగా గోగాకు, మునగాకు, మెంతి ఆకు వంటి ఆకుకూరలను మరియు బెల్లం తో చేసిన పిండి పదార్థాలు, కర్జూరం, ఎండు ద్రాక్ష , రాగి సంగటి , జావ , చిక్కీలు వంటి ఆహారం ఏదో ఒకటి రోజు ఆహారం లో తీసుకోవడం వల్ల రక్తహీనత ను అధిగమించునని ఫలితంగా మాతృ మరణాలు, శిశు మరణాలను తగ్గించవచ్చునని అన్నారు. అనంతరం గర్భవతుల తో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. జనన ప్రణాళికలు ఎక్కడ చేసుకున్నారు? ఏ. ఎన్.ఎమ్ సేవలు ఎలా అందుచున్నాయని అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి దస్త్రాలు పరిశీలించారు. కాన్పుల గది, వార్డులు, ఓ.పి.గదులు, పారిశుద్ధ్యం, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కావ్య సి.హెచ్.ఓ.ఇందిరా దేవి, ఆరోగ్య పర్యవేక్షకులు హేమలత, సాలమ్మ,,ఏ. ఎన్. ఎమ్ లు,స్టాఫ్ నర్సులు, పాల్గొన్నారు.

ఇ -పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-పీలేరు:తాము పండించే పంటలకు ఇ - పంట నమోదు తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారిని మమతారెడ్డి రైతులను కోరారు. మండలంలో గల రైతు సోదరులు రభి సీజన్ లో సాగు చేసిన పంటలమొక్క వివరాలను మీ పరిధిలో గల రైతు భరోసా కేంద్రాలనందు గల గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ఈ పంట నమోదు చేసుకోవలని, ఈప్రక్రియ ఫిబ్రవరి 25వ తేదీ తో ముగియ నుంది కావున ఇప్పటి వరకు పంట నమోదు చేసుకోని రైతులు ఎవరైన వున్నట్లు అయితే వెంటనే 25వ తేదీ లోపు పూర్తి చేయించు కోవలసినదిగా ఆమె రైతులను కోరారు. అదేవిదంగా 26 వ తేదీ లోపు రైతులు ఇ కే వై సి పూర్తి చేయవలసినదిగా రైతులుకు తెలిపారు.

అబద్దాల రాతలు మానండి

వైసీపీ నేతల మండిపాటు..

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప పార్లమెంట్ సభ్యులు వై.యస్. అవినాష్ రెడ్డి పై అపద్దల రాతలు, కడప వైసిపి నాయకులు అవినాష్ అన్న యువసేన ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంలో గురువారం సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్ నేతృత్వంలో వైసిపి నాయకులు కలిసి కడప నగరంలోని 7రోడ్స్ సర్కిల్ వద్ద విషపు రాతలు వండి వారుస్తున్న కొన్ని పత్రికలను దగ్ధం చేసి ఘాటుగా నిరసనలు తెలిపారు. పార్లమెంట్ సభ్యులు వై.యస్. అవినాష్ రెడ్డి పై ఉద్దేశ్యపూర్వకంగా బురద జల్లుతూ కేసులో ఇర్కించే ప్రయత్నం చేయడంపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ జరిగిన మీడియాతో మాట్లాడుతూ పలువురు నాయకులు ఈ విధంగా తమ ఆవేదనలను వ్యక్తం చేసారు. టిడిపి చెప్పినట్లు సిబిఐ సాగడం చాలా బాధాకరం అన్నారు సిబిఐ విచారణ అధికారిపై అందరిలోనూ అనుమానాలు వ్యక్తపరిచారు. బలవంతంగా తప్పుడు స్టేట్మెంట్స్ ఇవ్వాలని పిఏ కృష్ణా రెడ్డి ని, కువైట్ గంగాధర్ ని, ఉదయ కుమార్ లను సిబిఐ బెదిరింపులకు గురి చేయడంపై విస్మయం వ్యక్తం చేసారు. అపద్దాల స్టేట్మెంట్స్ ఇవ్వడానికి ఎవరు ముందుకు రాక పచ్చ పత్రికల టిడిపి నేతల కల్పితాల ఆధారంగా సిబిఐ విచారణ సాగిస్తుండడంపై వైసిపి నేతలు మండి పడ్డారు. నిజాలను బయటకు తీయాల్సిన సిబిఐ అధికారులే ఒక వ్యక్తిని టార్గెట్ చేస్తూ జరుగుతున్న విచారణ తీరుకు నిదర్శనం అన్నారు. వివేక మరణం వార్త విషయం అవినాష్ రెడ్డి కి మొదట తెలిపినది వివేకా బావమరిది అయిన శివ ప్రకాష్ రెడ్డే అని అన్నారు.సునీల్ యాదవ్ అవినాష్ రెడ్డి ఇంట్లో ఉన్నారని, హత్య విషయం ముందే తెలుసుననే ఇలాంటి విషపు రాతలు రాయడం ఇలాంటి ఆరోపనలు చేయించడం చాల బాధాకరమన్నారు. వివేక రాసినట్టుగా చెపుతున్న లేఖని సిబిఐ ఎందుకు దాస్తోంది? లేఖ ఆధారంగా విచారణ ఎందుకు చేపట్టలేదన్నారు. సిబిఐ కోర్టు కు సమర్పించిన కౌంటర్ బెయిల్ కాపీలు కోర్టుకు చేరక మునుపే పచ్చ పత్రికల్లో అచ్చు వేయడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అపద్దాల రాతలు రాస్తున్న పచ్చ పత్రికలకు చరమ గీతం పాడాలన్నారు. అనంతరం వైసీపీ మహిళా నాయకురాలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సెవెన్‌రోడ్ సర్కిల్ చుట్టూ డౌన్ డౌన్ రామోజీరావు, రాధాకృష్ణ అంటూ నినాదాలు చేస్తూ పత్రికలను చించి కాల్చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు సమర్నాద్ రెడ్డి, వైసిపి నాయకులు అఫ్జల్ ఖాన్, సుభాన్ భాషా, సుబ్బారెడ్డి, బంగారు నాగ యాదవ్, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, రెహమాన్, కే బాబు, బసవరాజ్, రామ్ లక్ష్మణ్ రెడ్డి, వినోద్ కుమార్, శ్రీ రంజన్ రెడ్డి, ఈటె రామచంద్రయ్య, అలీ అక్బర్, గౌస్ బాషా (చాక్లెట్), ఆరి ఫుల్లా, గయాజ్, సంపత్ కుమార్, సీమోను, త్యాగరాజ్, జిఫ్రుల ఖాన్, మహిళా నాయకురాలు సుబ్బమ్మ, తొలిసమ్మ రత్నకుమారి, మల్లేశ్వరి, సుజాత, సునీత రెడ్డి, సుశీలమ్మ, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు ఆస్థులను పరిరక్షణ చేయాల్సిన అధికారులు కార్యాలయాలకే పరిమితం

- వక్ఫ్ బోర్డు ఆస్థులను పరిరక్షణ చేసేది ఎవరు
- ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వక్ఫ్ బోర్డు ఆస్థులను కాపాడాలని, ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి షరీఫ్ పేర్కొన్నారు. గురువారం ఆయన స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో వక్ఫ్ బోర్డు ఆస్థులను పరిరక్షించడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. ఆక్రమణ దారుల నుండి వక్ఫ్ భూములను కాపాడాలని ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ పరిధిలో మోడమీది పల్లి మసీదుకు సంబంధించిన వక్ఫ్ భూమి 13వ గెజిట్‌లో సీరియల్ నంబరు 175గా నమోదు అయిన సర్వే నంబరు 278/1లో ఒక ఎకరా 2సెంట్లు గజాల్లో నమోదు కాగా అందులో 25సెంట్లు మాత్రమే రికార్డులలో ఎక్కించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా చాపాడు మండలంలోని అల్లాడుపల్లె గ్రామ పొలం నెం.203లో 6.52ఎకరాల భూమి 13వ గెజిట్‌లో సీరియల్ నెం.148 టీ.డి నెంబరు 2122గా నమోదు అయిందని, ఈ భూమిని ఇతరుల పేర్లతో రిజిస్ట్రేషన్ చేసినారని అన్నారు. చాపాడు తహసీల్దార్, ప్రొద్దుటూరు తహసీల్దార్‌కు, కొత్తపల్లె పంచాయతీ కార్యదర్శికి, కడప జిల్లా వక్ఫ్‌బోర్డ్ ఇన్స్‌పెక్టర్ మరియు ఆడిటర్ కి అనేక ఫిర్యాదులు చేయడం జరిగిందని, అయినా అధికారులు స్పందించిన పాపాన పోలేదని అన్నారు. అధికారులు స్పందించకపోవడంతో చాపాడు తహసీల్దార్ కార్యాలయంలో స్పందనలో 20.12.2022వ తేదిన ఫిర్యాదు నెం.706/26/12/2022గా ఫిర్యాదుచేశా మన్నారు. 28.11.2022వ తేదిన రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మెన్ ఖాదర్‌బాష ప్రొద్దుటూరుకు వచ్చినప్పుడు ఆయనను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. అదేవిధంగా 08.02.2022వ తేదిన కడప జిల్లా పర్యటనకు వచ్చిన జాతీయ మైనార్టీ కమీషన్ కమిటీ సభ్యురాలు సయ్యద్ షహ జాదికి, రాష్ట్ర బోర్డు సీఈఓ కు ఫిర్యాదు చేయ డం జరిగిందని అన్నారు. వక్ఫ్ బోర్డ్ ఆస్థులను ఆక్రమణదారులు ఆక్ర మించి కోట్లాది రూపా యల భూమి క్రయ విక్రయాలు చేసుకుంటే సంబంధిత అధికారులు స్పందించకుండా కార్యాలయాలకే అంకితమయ్యారని అన్నారు. ఆస్థులను పరిరక్షించడంలో పూర్తిగా విఫలమైన అధికారులను తక్షణం విధుల నుండి తొలగించాలని అన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి వెంటనే వక్ఫ్ స్థలాలు ఎక్కడైతే ఉన్నాయో పరిశీలించి సర్వే చేసి, హద్దులు ఏర్పాటుచేసి, ప్రహరీ గోడలను నిర్మించి, సూచిక బోర్డులను ఏర్పాటుచేయాలని కోరారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ముస్లిం, మైనార్టీలతో కలిసి సంబంధిత కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ కన్వీనర్ బాబాఫక్రుద్దీన్, ఇన్సాఫ్ కమిటీ సభ్యులు బాష తదితరులు పాల్గొన్నారు.